ESTD : 1999
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY
స్టేట్ విజన్
STATE VISION
గురువారం 14-05-2026 పేజీలు : 16

## పీవీ విజ్ఞాన వేదిక పార్కును సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్



2 పేజీలో...



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన లోకాయుక్త జస్టిస్ రాజశేఖర్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన సైనిక్ సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ ఎన్. ఆర్. బాబు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని జూబ్లీహిల్స్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన EEPC India (Engineering Export Promotion Council of India) రీజనల్ చైర్మన్ రామన్ రఘు , రీజనల్ డైరెక్టర్ జె. వి. రాజగోపాల్ రావు.

### ఎంసిఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో మెగా గ్రోత్ కారిడార్ పైన

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష





హైదరాబాద్, మే 14 (విజన్ ఆంధ్ర) : ఎంసిఆర్ హెచ్ ఆర్ డి బోధి పెవిలియన్ లో మెగా గ్రోత్ కారిడార్ పైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్షించారు. హాజరైన సిఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్,తెలంగాణ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ ఉ డైరెక్టర్ డాక్టర్ టి.కె. శ్రీదేవి,డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ దేవేందర్ రెడ్డి,ఉన్నతాధికారులు

ఖమ్మం, వరంగల్, కరీంనగర్ కార్పొరేషన్ లకి ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటుచేయాలి .. అవసరమైన ఎస్టీపీ లు డిజైన్ చేయాలి రాబోయే ఎయిర్ పోర్టు లను దృష్టి లో ఉంచుకొని రోడ్ లను నిర్మించాలి.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ల నిర్మాణం లో సాంకేతికత ను వినియోగించుకోవాలి.. ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలని అన్నారు.రాబోయే ఎయిర్ పోర్టు లను దృష్టిలో ఉంచుకొని రోడ్ లను నిర్మించాలి.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ల నిర్మాణం లో సాంకేతికత ను వినియోగించుకోవాలి..

ఖర్చు తగ్గించుకోవడానికి ఈవీ వాహనాలను ప్రవేశపెట్టాలి.. లీజ్ కు తీసుకునే వాహనాలు కూడా ఈవీ వే ఉండాలి.. ప్రతి చోట పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి అయ్యేలా ఉండాలి.. అర్బన్ సెంట్రిక్ డెవలప్మెంట్ ప్లానింగ్ ఉండాలి.. సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్స్ , వేస్ట్ వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ లు అర్బన్ ప్లానింగ్ లో తప్పని సరిగా ఉండాలి.

మున్సిపాలిటీ లలో సోలార్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేయాలి.. పట్టణాలు ,నగరాల్లో రేడియేషన్ తగ్గించడానికి మల్టీ యుటిలిటీ టవర్స్ ఏర్పాటు చేయాలి..

ప్రతి చోట స్మార్ట్ పోల్స్ ఏర్పాటు చేయాలి.. ఆయా నగరాలు,పట్టణాల జనాభా తగినట్లు స్థానికం గా డిజైన్ చేసుకోవాలి..

ట్రాఫిక్ నియంత్రణ పైన ఏఐ వినియోగం పైన సాంకేతిక నిపుణుల సలహాలు తీసుకోవాలి సీవరేజ్ అండ్ వేస్ట్ వాటర్ మానేజ్మెంట్ బోర్డు నుంచి శుద్ధి చేసిన నీటినే భవన నిర్మాణాల్లో వాడేలా నిబంధన పెట్టాలి.. వరంగల్ ఎయిర్ పోర్ట్ కు కావాల్సిన నీటి అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకోవాలి..

సింగరేణి పరిధి లో ఉన్న అన్ని మున్సిపాలిటీ లను ఒక యూనిట్ గా చేయాలి సింగరేణి సంస్థ సిఎస్ఆర్ నిధులను స్థానికం గానే ఖర్చు చేయాలి.. నల్గొండ,యాదగిరి గుట్ట మధ్య టెంపుల్ కారిడార్ ఏర్పాటు.. ఆదిలాబాద్, నాగోబా ,బాసర,కడెం ప్రాజెక్ట్ లను కలుపుతూ టూరిజం కారిడార్ ఏర్పాటు చేయాలి.. కృష్ణా పుష్కరాలను దృష్టి లో ఉంచుకొని అలంపూర్ జోగులాంబ ఆలయాన్ని అభివృద్ధి చేయాలి.. మహబూబ్ నగర్,భూత్పూర్,జడ్చర్ల లను కలిపి కారిడార్ ఏర్పాటు చేయాలి..

కొత్తగూడం,పాల్వంచ, సుజాతనగర్ కలిపి కారిడార్ ఏర్పాటు.. రేడియల్ రోడ్లు పెద్ద మున్సిపాలిటీ లకు సమీపం లో ఉండేలా డిజైన్ చేయాలి.. వచ్చే 25 ఏళ్లకు సరిపోయేలా ప్రతిదీ డిజైన్ చేయాలి.. వరంగల్,కరీంనగర్, ఖమ్మం కారిడార్ భవిష్యత్ తెలంగాణ కు చాలా కీలకం.. ఎయిర్ పోర్ట్ రాక తో ఈ ప్రాంతం రూపు రేఖలు మారనున్నాయి.. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ను డిఫెన్స్ ఆధ్వర్యం లో ఏర్పాటు కాబోతుంది.. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్మార్ట్ పోల్స్,రోడ్స్,ఎస్ టీ పీ లు, పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి,ఈవీ వంటి అంశాల పైన ప్రతి చోట ఒకే విధమైన ప్రణాళికతో ముందుకు పోవాలి ..

# మంచి నీటి కొరత తీర్చిన సర్పంచ్ నరేష్ రెడ్డి



**-హరీష్ రావు నహకారంతో గ్రామాభివృద్ధికి కృషి చేస్తా**

నంగునూర్ మండలం మార్చి 13 విజన్ ఆంధ్ర మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే హరీష్ రావు నహకారంతో గ్రామాభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని మైసంపల్లి సర్పంచ్ నరేష్ రెడ్డి అన్నారు. నంగునూర్ మండల పరిధిలోని మైసంపల్లి గ్రామంలో కాళేశ్వరం నుండి వచ్చే త్రాగునీటిపై కొంత ఇబ్బంది ఏర్పడుతుంది. ప్రతి దినం వాటిపై ఆధారపడకుండా వేసవి దృశ్య మంచినీటి కొరత కారణంగా ప్రజల దాహార్తిని తీర్చడం కోసం 15 ఫైనాన్స్ నిధుల నుండి రాజ కాలనీ 3ఫేస్ బొర్ నుండి డబుల్ బెడ్ రూమ్ ఓవర్ హెడ్ ట్యాంక్ కి దాదాపు 350మీటర్లు పైప్ లైన్ వేసినట్లు సర్పంచ్ నరేష్ రెడ్డి తెలిపారు.

గతవారం బీసీ కాలనీలో ని 3ఫేస్ బొర్ నుండి ఓవర్ హెడ్ ట్యాంక్ కు దాదాపు 170మీటర్ల పైప్ లైన్ వేసినట్లు తెలిపారు. ఈ రెండు 3ఫేస్ మోటర్స్ ని అందుబాటులోకి తెచ్చి పైప్ లైన్ ద్వారా వాటర్ ట్యాంక్ లకు అనుసంధానం చేయడంతో గ్రామంలో మంచినీటి కొరత తీరిపోతుందని సర్పంచ్ తెలిపారు. ఈ పనులకు సహకరించిన వార్డు సభ్యులకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

# వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్, ప్రజాప్రతినిధులు

మల్లార్, మే13 విజన్ ఆంధ్ర : ఎడ్లపల్లి గ్రామంలో బుధవారం జరిగిన జినుకల సారయ్య కుమార్తె రమ్య, చింతకింది రమేష్ కుమారుడి వివాహానికి.. అలాగే ఇసురం శంకర్ కుమార్తె వివాహ వేడుకకు గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్, ఉప సర్పంచ్ వేల్పుల రమేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ లక్ష్మిరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ వేడుకల్లో వార్డు సభ్యులు చెన్నవేని సుగుణ లక్ష్మణ్, మేరుగు శ్రీనివాస్, తోకల రమ సమ్మయ్య, లావుడ్య రవీందర్, అక్కినవేని మాంతయ్య, బత్తుల తిరుపతి, మద్దెల రాజబాబు, మద్దెల రాజకుమార్, అజ్మీర శివ, కామ వెంకటేష్, మంథని బుచ్చయ్య, గుర్రం సారయ్య గ్రామ ప్రజలు పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.

# రైతులపై రైల్వే అధికారుల బెదిరింపులు నిలిపివేయాలి

**- మందా సైదులు**

**- సిపిఎం మధిర మండల కార్యదర్శి**

**- మందడపు ఉపేంద్ర రావు**

**రైతు సంఘం మండల కార్యదర్శి.**



మధిర,మే13(విజన్ఆంధ్ర)మధిరమండలందెందుకూరు రెవెన్యూ పరిధిలో గల రైల్వే అధికారులు పాత హద్దులు దాటి రైతుల పొలాల్లోకి ప్రవేశించి రైల్వే లైన్ పక్కన గోడ నిర్మాణం కొరకు రైతుల పొలాల్లోకి అడ్డగోలుగా హద్దులు మారుస్తూ ఉన్నారని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు తమ పొలాల్లోకి ఆక్రమంగా రావడానికి వ్యతిరేకించిన రైతులను ఉద్దేశించి రైల్వే అధికారులు కేంద్ర బలగాల సహాయంతో రైతులను అరెస్టులు చేయిస్తామని జైల్లో వేయిస్తామని సంబంధిత రైల్వే అధికారులు బెదిరిస్తున్నట్లు తెలియజేశారు . తమకు పూర్తిస్థాయిలో భూమి కేటాయింపు జరిగిందని తమ పనులను అడ్డుకో రాదని సంబంధిత రెవిన్యూ శాఖ నుండి అన్ని అనుమతులు లభించాయని రైతులకు తెలియజేశారు. ఈ విషయమై స్థానిక తాసిల్దార్ నీ వివరణకోరగారైల్వేపనులకుసంబంధించిన హద్దులుహద్దులు కేటాయింపులు కొత్తగా ఏమి జరగలేదనిరైతులు ఆందోళన చెందవద్దని తెలియజేశారు. నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించిన తరువాతనే పనులు మొదలు పెట్టాలని మందా సైదులుసిపిఎం మధిర మండల కార్యదర్శి మందడపు ఉపేంద్ర రావురైతు సంఘం మండల కార్యదర్శిఅధికారులకుఅధికారులకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా రైతులు చేస్తున్న పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలోచావా వెంకటేశ్వరరావు గుర్రం వెంకట్రావు ఓట్ల శంకర్రావు అద్దంకి భాస్కరరావు యడ్లపల్లి వెంకటేశ్వరరావు యడ్లపల్లి నరసింహారావు యడ్లపల్లి శ్రీనివాసరావు చెరుకూరి చంద్రావు ఐతం కృష్ణారావు ఐతం వెంకటేశ్వరరావు ఓట్ల రఘుబాబు మాదాల శరత్ చుంచు విజయ్ తదితరులు వున్నారు

# పీవీ విజ్ఞాన వేదిక పార్కును సందర్శించిన మంత్రి పొన్నం ప్రభాకర్

విజన్ ఆంధ్ర ఏప్రిల్ 13 అక్కన్నపేట : హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో నిర్మాణంలో ఉన్న పీవీ విజ్ఞాన వేదిక పార్కును మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఫోటో గ్యాలరీ, కాన్ఫరెన్స్ హాల్‌తో పాటు పెండింగ్‌లో ఉన్న ఇతర పనులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తయ్యేలా మరిన్ని నిధులు మంజూరు చేయడానికి చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. అనంతరం భీమదేవరపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అదనపు తరగతి గదులు, మౌలిక సదుపాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో నవోదయ పాఠశాలల ఏర్పాటుతో విద్యా వ్యవస్థ అభివృద్ధికి కృషి చేసిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామమైన వంగరలో పీవీ మెమోరియల్‌ను త్వరగా పూర్తి చేసి, వచ్చే నెలలో జరిగే వారి జయంతి వేడుకలను ఇదే ప్రాంతంలో నిర్వహించేందుకు ప్రణాళిక



రూపొందిస్తున్నామని తెలిపారు. అలాగే వంగరలో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని, ఈ ప్రాంతంలో విద్యా వ్యవస్థను మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు.

# హుస్నాబాద్ మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నిక

**- నూతన కోఆప్షన్ సభ్యులుగా ఎండి హసన్ పున్న లావణ్య భూక్య సరోజన ఎన్నిక**

**- ఎక్స్ అఫీషియో సభ్యునిగా పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్**

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 13 : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీలో కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు బుధవారం రోజున ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎక్స్ అఫిషియో సభ్యులుగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయ్యారు. మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికకు ఓటింగ్ కమిషనర్ మల్లికార్జున్ నిర్వహించారు. జనరల్ కేటగిరీ లో కో ఆప్షన్ సభ్యులుగా పున్న లావణ్య , భూక్యా సరోజన ఎన్నికయ్యారు. మైనార్టీ విభాగంలో కో ఆప్షన్ సభ్యుడిగా మహమ్మద్ హసన్ ఎన్నికయ్యారు. భిన్నాభిప్రాయాలు వ్యక్తం కావడముతో మరొక కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక వాయిదా వేశారు. కో ఆప్షన్ సభ్యులుగా ఎన్నికైన పున్న లావణ్య , భూక్యా సరోజన , మహమ్మద్ హసన్ ల చేత మున్సిపల్ కమిషన్ మల్లికార్జున్ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కో ఆప్షన్ సభ్యులను మంత్రి అభినందించి సత్కరించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ నూతనంగా కొ ఆప్షన్ ఎన్నిక చేసుకోవడం జరిగిందని,ఒకటి ఖాళీగా ఉందని భిన్నాభిప్రాయాలు ఉన్నాయి ఏకాభిప్రాయం కోసం ప్రయత్నం చేస్తున్నామన్నారు. కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యుల హుస్నాబాద్ అభివృద్ధి లో భాగస్వామ్యం కావాలని కోరారు. నియోజకవర్గాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకుపోతామని,20 మంది కౌన్సిలర్ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. మున్సిపాలిటీ లో ఉన్న అన్ని వార్డుల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. అవి పూర్తయితే కొత్తగా ఇందిరమ్మ ఇళ్లు వస్తాయని కొత్తగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులు మున్సిపల్ కి మంచిపేరు తెచ్చేలా కౌన్సిలర్ లతో కలుపుకుంటూ ఒకే గొంతుగా ముందుకు పోవాలని సూచించారు.

### ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్య వారోత్సవాలు

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా విద్యా వారోత్సవాల్లో భాగంగా హుస్నాబాద్ వైశ్య భవన్ లో సర్పంచ్ లు ,కౌన్సిలర్ లతో ఎడ్యుకేషన్ వర్క్ షాప్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరయారు. నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ ప్రభుత్వ బాలురు ,బాలికలు కాలేజీల్లో ,సాంఘిక సంక్షేమ పాఠశాలల్లో, మోడల్ స్కూల్, మహాత్మా



జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల, అక్కన్న పేట ట్రైబల్ స్కూల్స్ లలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థి , విద్యార్థినులను అభినందించి సత్కరించారు. గ్రామాల్లోకి ప్రవేటు బస్సులు రాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలన్నారు. బడిబాట ద్వారా ఇంటింటి తిరిగి పిల్లలను చేరేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ, వైస్ చైర్మన్ చిత్తారి పద్మ,డీఈవో శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవో రామ్మూర్తి , ఏంఈవో లు , హుస్నాబాద్ , కోహెడ , అక్కన్నపేట,బెజ్జంకి మండలాల సర్పంచ్ లు ,కౌన్సిలర్లు,ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఆదానపు కలెక్టర్

హత్నూర విజన్ ఆంధ్ర హత్నూర )మే 13 హత్నూర మండలంలోని దేవులపల్లి. చందాపూర్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ టీ.ఎల్ సంగీత ఆకస్మికంగా సందర్శించి ఆరబెట్టిన వరి ధాన్యం తేమశాతాన్ని పరిశీలించారు. కేంద్రాల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి అవసరమైనన్ని గోని సంచులు ఉండేలా చూసుకోవాలని ఇబ్బందికి సూచించి రికార్డులను పరిశీలించారు.

అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ధాన్యం అమ్ముకోవడానికి వచ్చిన రైతులకు కేంద్రాల వద్ద నీడ నీరు కల్పించాలని రైతులకు కేంద్రాల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవలసిన బాధ్యత కేంద్రాల వద్ద ఉన్న సిబ్బంది చూడాలని ఆదేశించారు. సిబ్బందికి కేంద్రాల వద్ద కానీ ధాన్యం రవాణా కు కావలసిన లారీలకు సంబంధించిన ఇబ్బందులు కలిగితే ఎప్పటికప్పుడు స్థానిక తహసిల్దార్ కు తెలియజేయాలని సూచించారు. అనంతరం సిరిపుర గ్రామ శివారులో గల ఆదిత్య రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేసి రైస్ మిల్ కు వస్తున్న ధాన్యం నిలువలను రికార్డులను పరిశీలించారు.అలాగే రవాణాకు కావలసిన వాహనాలను తగిన సమయంలో పంపించాలని మిల్లర్లను ఆదేశించారు. ధాన్యం ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేకరించాలని అవకతవకలు జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని మిల్లర్ యజమానులను హెచ్చరించారు. కార్యక్రమంలో తహసిల్దార్ పర్వీన్ షేక్. ఎంపీడీవో శంకర్. ఐకెపి ఎపిఎం లు పాల్గొన్నారు.

## దాతలు సహాయం అందించండి



8 నెలల పాపకు పునర్జన్మ ఇద్దాం. మనం చేసే సహాయం చిన్నారి జీవితానికి వెలుగు. సహకరిస్తున్న దాతలకు ధన్యవాదములు. వి.ఎస్.ఎస్.ఎస్ ఫౌండర్ అండ్ చైర్మన్ డా, సురభి శ్రీధర్ బుడిబుడి అడుగులతో ఇప్పుడిప్పుడే అడుగులు వేస్తున్న చిన్నారి వేదశ్రీ ని. ఓ మాయదారి రోగం ఇబ్బంది పెడుతుంది. పెద్దపల్లి జిల్లా రామగుండం అయోధ్య నగర్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ వీరిశెట్టి శేఖర్ – భవాని దంపతుల కుమార్తె 8 నెలల పాప వేదశ్రీకి మెదడుకు ఆక్సిజన్ అందక న్యూరో ప్రాబ్లమ్ తో బాధపడుతూ అనారోగ్య సమస్యలతో బాధపడుతుంది. గత నెల 23న, చిన్నారి వేదశ్రీకి ఫిడ్స్ రావడంతో కరీంనగర్ హాస్పిటల్ కి తీసుకోనివెళ్లగా మెరుగైన వైద్య సేవల కోసం హైదరాబాద్ కొండాపూర్ లోని కిమ్స్ హాస్పిటల్ లో చిన్నారిని అడ్మిట్ చేసి వైద్య సేవ అందిస్తున్నారు. గత 30 రోజులుగా హాస్పిటల్ ఉంటూ వైద్య సేవలు పొందుతున్న చిన్నారికి వైద్య ఖర్చులకోసం 30 లక్షల రూపాయలు ఖర్చు అవుతాయని వైద్యులు తెలుపగా వైద్య ఖర్చులకోసం చిన్నారి కుటుంబ సభ్యులు దాతల సహకారం కోరుతున్నారు. దాతలు ఎవరైనా ఉంటే చిన్నరి వైద్య సహాయం కోసం సహాయం అందించాలని. వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ దాతలను కోరారు. సహాయం అందించే దాతలు 9963142880 నంబర్ కు గూగుల్ పే, ఫోన్ పే ద్వారా సహాయం అందించాలని తెలిపారు. మనం చేసే ఈ సహాయం చిన్నారి జీవితానికి వెలుగు ఇచ్చిన వాళ్ళం అవుతామని సురభి శ్రీధర్ అన్నారు. దాతలు స్పందించాలని చిన్నారికి పునర్జన్మను ఇవ్వాలని దాతలు సురభి శ్రీధర్ కోరారు.

## నీట్-యూజీ పరీక్షల్లో అవకతవకలు అత్యంత దురదృష్టకరం

**--పేపర్ లీకేజీలకు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి.**

**--ఎయిమ్స్ ఆధ్వర్యంలో పారదర్శకంగా పరీక్షలు నిర్వహించాలి.**

**--ఆన్‌లైన్ పరీక్ష విధానంపై కేంద్రం ఆలోచన చేయాలి.**

**--బీసీ జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి.**



తాండూరు, మే 13 (విజన్ ఆంధ్ర) దేశవ్యాప్తంగా నీట్–యూజీ పరీక్షల నిర్వహణలో వెలుగుచూస్తున్న అవకతవకలు, పేపర్ లీకేజీలు, అక్రమాలు అత్యంత ఆందోళనకరమని బీసీ సంఘము జాతీయ కార్యవర్గ సభ్యులు రాజ్ కుమార్ కందుకూరి తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు.లక్షలాది మంది విద్యార్థులు సంవత్సరాల పాటు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, పరీక్షల నిర్వహణలో జరిగిన నిర్లక్ష్యం మరియు అవినీతి కారణంగా వారి భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దేశంలో విద్యా వ్యవస్థపై, పరీక్షల పారదర్శకతపై విద్యార్థులు మరియు తల్లిదండ్రుల నమ్మకం దెబ్బతింటోందని పేర్కొన్నారు. ప్రత్యేకంగా పేద, మధ్యతరగతి మరియు బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కోట్ల రూపాయల కోచింగ్ వ్యవస్థల మధ్య సామాన్య విద్యార్థులు పోటీ పడుతుంటే, పేపర్ లీకేజీలు మరియు అక్రమాలు వారి ఆశలను ఛిద్రము చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం వెంటనే పేపర్ లీకేజీలకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, పరీక్షల నిర్వహణను ఎయిమ్స్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయి పారదర్శకతతో నిర్వహించాలని రాజ్ కుమార్ కందుకూరి డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును కాపాడేలా కఠినమైన మరియు విశ్వసనీయమైన పరీక్షా విధానాన్ని అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

గతంలోనే పలువురు నిపుణులు ఆన్‌లైన్ పరీక్ష విధానం అమలు చేయాలని అభిప్రాయపడ్డారని, ప్రస్తుతం జరుగుతున్న ఘటనలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం ఆన్‌లైన్ పరీక్షల నిర్వహణపై కూడా సీరియస్‌గా ఆలోచించాలని కోరారు.

## రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించిన రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్

విజన్ ఆంధ్ర హత్నూర : రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్ రొయ్యపల్లి గ్రామంలో సొసైటీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ఉండేది కానీ ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలు సెంటర్ రొయ్యపల్లి గ్రామానికి సంబంధించి మాకు ఇచ్చినటువంటి లిస్టులో రాలేదు కాబట్టి మేము అక్కడి ధాన్యాన్ని కొనుగోలు చేయలేమని

సీఈఓ శ్రీనివాస్ చెప్పగా ఇట్టి విషయమై గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ రొయ్యపల్లి రైతులతో కలిసి సంగారెడ్డి లోని డిసిఓ గారిని కలిసి విషయం తెలపడం జరిగింది గతంలో జరిగినటువంటి కొన్ని కారణాలవల్ల అక్కడి కొనుగోలు సెంటర్ ను తీసివేయడం జరిగిందని చెప్పినారు వెంటనే రొయ్యపల్లి గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ మరియు రైతులతో కలిసి నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి గారిని కలిసి జరిగిన విషయం చెప్పగా తను వెంటనే డిసిఓ గారిని మరియు కలెక్టర్ గారితో ఫోన్లో మాట్లాడడం జరిగింది మన సొసైటీ చైర్మన్ దుర్గా రెడ్డి గారి సహకారంతో కలెక్టర్ గారిని పలుమార్లు రైతులతో సర్పంచ్ పోచ గౌడ్ గారు కలిసి జరిగిన విషయం మొత్తం కలెక్టర్ గారితో చెప్పగా



కలెక్టర్ గారు స్పందించి తిరిగి యధావిధిగా రొయ్యపల్లి గ్రామంలో వరి కొనుగోలు సెంటర్ ను ఏర్పాటు చేయగలరని డి సి ఓ గారికి చెప్పడంతో ఈరోజు ఉదయం సొసైటీ చైర్మన్ దుర్గా రెడ్డి స్థానిక సర్పంచ్ పోచ గౌడ్ ఆధ్వర్యంలో రొయ్యపల్లి గ్రామంలో కొనుగోలు కేంద్రం కొబ్బరికాయ కొట్టి ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రొయ్యపల్లి సర్పంచ్ పోచ గౌడ్ మరియు రైతులు పాల్గొన్నారు ఇందుకు రైతులు చాలా సంతోషం వ్యక్తం చేశారు ఈ కొనుగోలు సెంటర్కు సహకారం చేసినటువంటి పెద్దలు రాజి రెడ్డి గారికి దుర్గా రెడ్డి గారికి గ్రామ సర్పంచ్ పోచ గౌడ్ గ్రామ రైతులు గ్రామపెద్దలు కృతజ్ఞతలు తెలిపినారు

## తెలంగాణ రాష్ట్రానికి బొడ్రాయి, బోనాలు ప్రతీకలు..

**- దేవాలయాల అభివృద్ధి ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**- రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి**

కుకునూరుపల్లి, మే 13,విజన్ ఆంధ్ర : తెలంగాణ రాష్ట్రం సంస్కృతి, సంప్రదాయలకు నిలయమని రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. బుధవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో జరుగుతున్న బొడ్రాయి ప్రతిష్టాపన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం పేరు చెప్తే గుర్తుకు వచ్చేది బొడ్రాయి, బోనాలని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రతి యేటా బోనాల పండుగని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ప్రజా ప్రభుత్వంలో దేవాలయాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామ దేవతలను దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. నూతన కుకునూరుపల్లి మండల కేంద్రంలో ఎలాంటి అభివృద్ధి పనులు కావాలన్నా, తన తోడ్పాటును అందిస్తానన్నారు. బొడ్రాయి పూజల్లో పాల్గొన్న మంత్రికి కార్యక్రమ నిర్వాహకులు శాలువాతో సత్కరించారు. అనంతరం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని మంత్రి సందర్శించి, అక్కడ జరిగిన పూజల్లో పాల్గొన్నారు.



గౌడ సంఘం సభ్యులు మంత్రి ని శాలువాతో సత్కరించి, ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఇండ్ల కనకయ్య, స్థానిక సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉపసర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచ్ లు కాచం నవీన్ కుమార్, ఐలం యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పొద్దుటూరి శ్రీనివాస్ గుప్తా, రెడ్డమైన రవీందర్, శివలింగు సత్యం, రాయారపు శ్రీనివాస్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కొంతం కర్ణాకర్, ఉపాధ్యక్షులు ఈగ తిరుపతి, కొంతం రవీందర్, ఇండ్ల శ్రీకాంత్, గ్రామ ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# స్వామి భక్తికి నిదర్శనం వాయుపుత్రుడు



- ఆయన మార్గం అందరికీ ఆదర్శం కావాలి.
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
- చేగూర్ లో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభితం, వైభవంగా అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట.
- ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,ప్రముఖులు

నందిగామ:మే 13(విజన్ ఆంధ్ర న్యూస్): స్వామి భక్తికి నిదర్శనం వాయుపుత్రుడు ఆంజనేయస్వామి అని,ఆయన మార్గం అందరికీ ఆదర్శం కావాలని,షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామం ఆధ్యాత్మిక పండుగకు వేదికైంది గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం మరియు విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం స్వామివారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చేగూర్ గ్రామంలో మంచి నాయకత్వం ఉందని,పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక కార్యక్రమాలలో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు.ఈ గ్రామం ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందాలని ఆశిస్తున్నట్లు తెలిపారు.ప్రతి ఒక్కరి పైన ఆంజనేయస్వామి దయ ఉండాలని ఆ స్వామిని వేడుకున్నానని వెల్లడించారు.

ఇంత చక్కని ఆధ్యాత్మిక కార్యక్రమానికి తనకు ఆహ్వానం పలకడం,తాను రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.గ్రామ పెద్దలు ఇంత మంచి ఆధ్యాత్మిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టడమే కాకుండా గ్రామానికి రాజకీయ ప్రముఖులను పార్టీలకు అతీతంగా ఆహ్వానించి అందరి మన్ననలు పొందారని,ఆధ్యాత్మికంగా గ్రామంలో ఎంత మంచి కార్యక్రమాన్ని చేపట్టిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు దేపల్లి కుమారస్వామి గౌడ్,స్థానిక సర్పంచ్ మంకాల శ్రీశైలం,ఉపసర్పంచ్ ఆవుల మంద శివశంకర్, మాజీ ఎంపిపి శివశంకర్ గౌడ్,వార్డుసభ్యులు భాస్కర్ గౌడ్,సోలిపేట శ్రీనివాస్,మనక సురేష్,కావలి భీమయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్ చారి, సర్పంచులు బుగ్గ సాలయ్య, గొల్లపల్లి అశోక్, కొమ్ము కృష్ణ,మల్లేష్, పబ్బయి శ్రీశైలం,మాజీ సర్పంచ్ వీరేందర్ గౌడ్,కావలి కృష్ణ,సతీష్ పటేల్,స్థానిక ప్రజా ప్రతినిధులు,నాయకులు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సుల్తాన్‌పూర్‌లో ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం

చౌటకూర్ మే 13 ( విజన్ ఆంధ్ర ) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా చౌటకూర్ మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన మంగళి మహేందర్ నూతన గృహ ప్రవేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంటి గీతారాణి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం పేదల సొంతింటి కలను నిజం చేస్తోందన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు గౌరవప్రదమైన నివాస వసతి కల్పించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేశ్. వార్డు సభ్యులు సద్దాం, నేతప్రభు, మోష కిషన్, శ్రీనివాస్ రెడ్డి, సోను, శ్రీశైలం, గ్రామ అధ్యక్షులు మహేష్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మగూడెం బిఆర్ఎస్ నాయకుడు పై సస్పెండ్ వేటు...

**!!పార్టీని బలహీనపరిచే కార్యక్రమాలే కారణం..!!**

**!!పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించిన ప్రతి వారిపై ఇవే చర్యలు ఉంటాయి భవిష్యత్తులో..!!**

విజన్ ఆంధ్ర ,మోతె, మే 13 : మండల పరిధిలోని తుమ్మగూడెం గ్రామపంచాయతీలో బిఆర్ఎస్ పార్టీలో ఉంటూ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన విరండి పాపా చారి అనే గ్రామ నాయకుడు పై సస్పెండ్ వేటు పడింది. పార్టీ సిద్ధాంతాలకు పార్టీ విధి విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాడని , భారతీయ రాష్ట్ర సమితి గ్రామ శాఖ కార్యవర్గం గ్రామ శాఖ అధ్యక్షులు కుక్క బిక్షం గౌడ్. బుధవారం తుమ్మగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు, మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు యాదవ్ కు ఇతనిపై ఫిర్యాదు చేసి అధిష్టాన అభీష్టం మేరకు పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించినందుకే వీరండీ పాపచారి అనే ఇతనిని శాశ్వతంగా పార్టీ సభ్యత్వము నుండి రద్దుచేసి, పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లుగా తుమ్మగూడెం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కార్యవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు గ్రామ శాఖ అధ్యక్షులు ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జాప్యాన్ని నిరసిస్తూ

సుల్తాన్పూర్ వద్ద నాందేడ్ - అకోలా 161 వ జాతీయ రహదారిపై కోర్పోల్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నా చేపట్టారు.

# ఇది విద్యా మాఫియా కుట్ర !

- **నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి**
- **ఎన్టీఏను పూర్తిగా ప్రక్షాళన చేయాలి**
- **విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి**
- **తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ డిమాండ్**

కాటారం, మే 13 (విజన్ ఆంధ్ర): దేశవ్యాప్తంగా కోట్లాది విద్యార్థుల భవిష్యత్తును నిర్ణయించే నీట్ 2026 పరీక్షల్లో జరిగిన పేపర్ లీకేజీ ఘటన అత్యంత దారుణమైనదని , ఆందోళనకరమైనదని తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టీపీఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుంచి ఈ లీక్ నెట్‌వర్క్ బయటపడినట్లు సమాచారం వచ్చిందని, వాట్సాప్ , టెలిగ్రామ్ ద్వారా ప్రచారం అయ్యాయని ఆయన ఆరోపించారు. అసలు ప్రశ్నాపత్రంతో వాటిలో 100 కు పైగా ప్రశ్నలు మ్యాచ్ అయ్యాయని ఆరోపణలు వచ్చాయని, పరీక్షలను సరిగ్గా నిర్వహించలేని నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ను ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారంలో విలేకరుల సమావేశంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ (టిపిఎఫ్) జిల్లా అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ దేశంలో ఇప్పటికే నిరుద్యోగం, కార్పొరేట్ విద్యా వ్యవస్థ, కోచింగ్ మాఫియా భారంతో ఇబ్బందులు పడుతున్న విద్యార్థులపై ఇది మరో మోసపూరిత దాడి అని అన్నారు . పరీక్షకు ముందు ప్రశ్నాపత్రం బయటకు రావడం, అనేక ప్రశ్నలు అసలు పరీక్షతో సరిపోవడం, తదనంతరం పరీక్ష రద్దు వరకు వెళ్లడం దేశ పరీక్షా వ్యవస్థ పూర్తిగా వైఫల్యానికి గురైందని స్పష్టం చేస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) విద్యార్థుల విశ్వాసాన్ని పూర్తిగా కోల్పోయిందన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాస్తుంటే, డబ్బు, అవినీతి, కోచింగ్ మాఫియా, రాజకీయ సంబంధాల ఆధారంగా కొందరికి ప్రశ్నాపత్రాలు చేరడం అత్యంత ప్రమాదకర పరిస్థితి అని ధ్వజమెత్తారు . ఇది కేవలం పేపర్ లీక్ కాదని, విద్యార్థుల భవిష్యత్తును అమ్ముకునే విద్యా మాఫియా కుట్ర అని అన్నారు. నీట్ –2026 పేపర్ లీకేజీపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి పర్యవేక్షణలో సమగ్ర విచారణ జరపాలని, లీకేజీకి పాల్పడిన మాఫియా, అధికారులు, మధ్యవర్తులు, సంబంధిత సంస్థలపై కఠిన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, ఎన్టీఏ లో జరుగుతున్న అవినీతి, నిర్లక్ష్యం, ప్రైవేటీకరణ ధోరణులపై పూర్తిస్థాయి ప్రక్షాళన చేపట్టాలని, విద్యార్థుల మానసిక వేదన, ఆర్థిక నష్టానికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో జాతీయ స్థాయి పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేలా బలమైన భద్రతా వ్యవస్థ ఏర్పాటు చేయాలని, కోచింగ్ కార్పొరేట్ మాఫియాపై కేంద్ర ప్రభుత్వం కఠిన నియంత్రణలు విధించాలని సూచించారు. దేశ విద్యార్థులు, యువత భవిష్యత్తుతో చెలగాటమాడుతున్న పాలకుల వైఖరిని తెలంగాణ ప్రజా ఫ్రంట్ తీవ్రంగా ఖండిస్తోందన్నారు . విద్యను వ్యాపారంగా మార్చి, పరీక్షలను అవినీతి కేంద్రాలుగా మార్చే విధానాలకు వ్యతిరేకంగా రైతులు. విద్యార్థి, యువజన. ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ఫ్రంట్ జిల్లా నాయకులు అయిత బాపు, దాసరి రమేష్, దారకొండ సూర్యశంకర్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పిటిసి



లింగాల గణపురం మే 13 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం జనగామ పట్టణ కేంద్రంలో పర్యటించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ జెడ్పిటిసి సభ్యులు గుడి వంశీధర్ రెడ్డి నందన గార్డెన్ నందు నవాబుపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొల్లంపల్లి నాగేందర్ సోదరుడు బొల్లంపల్లి మహేందర్ కుమార్తె వివాహనికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో పాటుగా సర్పంచ్ లు నర్సింగ రామకృష్ణ, చౌదరిపల్లి విజయ్ భాస్కర్, నాయకులు కాటం కుమార్ ,మాజీ ఎంపీటీసి ఉప్పల మధు, బుషిగంపల ఆంజనేయులు,గండి శ్రీను, రాగం నారాయణ, తీగల శ్రీను, గోసుల శ్రీనివాస్, గండి సుకేష్ పాల్గొన్నారు.

## యర్రబోయినపల్లి గ్రామం లో త్రాగు నీటి దాహార్తి ని తీర్చిన సర్పంచ్ పోట్రు

**- -పంచాయతీ నిధులతో నూతన బోరు.**

**- -బోరు పనులను పర్యవేక్షించిన పోట్రు ప్రవీణ్**



కల్లూరు, మే 13 (విజన్ ఆంధ్ర ) మండల పరిధి లోని యర్రబోయినపల్లి గ్రామ పంచాయితీ అంబేద్కర్ నగర్ ప్రజలు తాగు నీటి సమస్య తో బాధపడుతున్న విష్యం తెలుసుకుని దాహార్తి తీర్చేందుకు పంచాయితీ నిధులతో నూతన బోర్ వేయించి పనులను పూర్తిచేసే విధంగా ముందుకు వెళుతున్న సర్పంచ్ పోట్రు శ్రీనివాసరావు .

మిషన్ భగీరథ నీరు అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్న కాలనీ ప్రజల కోసం పంచాయతీ నిధులతో నూతన బోరు వేయించి త్రాగు నీటిని అందించేందుకు కృషి చేశారు,సర్పంచ్ చొరవతో బోరు పనులు ప్రారంభం కావడంతో . ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

ఇదిలా ఉండగా జరుగుతున్న బోరు పనులను సత్తుపల్లి నియోజక వర్గ బి.ఆర్.యస్ పార్టీ యువ నాయకులు, యర్రబోయినపల్లి గ్రామ యువ నాయకులు,సర్పంచ్ కుమారుడు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత (ఛైర్మన్) పోట్రు ప్రవీణ్ స్వయంగా పర్యవేక్షించి పనులు వేగవంతంగా పూర్తిచేసి త్వరలోనే ప్రజలకు నీటిని అందుబాటులోకి తెస్తామని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.సమస్య ద్రుష్టి కి వచ్చిన వెంటనే స్పందించి పరిస్కారం మార్గం చూపిన సర్పంచ్ కి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేసారు .

ఈ కార్యక్రమం పంచాయితీ కార్యదర్శి, పంచాయితీ వార్డు సభ్యులు, ముఖ్య నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థపై సర్పంచులకు అవగాహన



ఏన్కూరు, మే 13(విజన్ ఆంధ్ర): ప్రజా పాలన ప్రగతి ప్రణాళికాలో భాగంగా విద్యా వారోత్సవాల సందర్భంగా బుధవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచులకు అవగాహన సదస్సు జరిగింది. పాఠశాలల బలోపేతం, మౌలిక వసతుల కల్పన, విద్యార్థుల నమోదు పెంపుదల తదితర వాటిపై అవగాహన కల్పించారు. గ్రామాలలో విద్యా వ్యవస్థను మరింత మెరుగుపరచడానికి సహకరించాలని కోరారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పల్లి భాగ్యశ్రీ, ఏఎంసీ చైర్మన్ లచ్చిరాం నాయక్, ఎంఈఓ పీ.నాగిరెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం వాసవిదేవి, బాలకోన్నత పాఠశాల హెచ్ఎం లక్ష్మా, రిసోర్స్ పర్సన్ సాగి సుజాత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## క్రీడలకు కాంగ్రెస్ యువనేత అలపాటి అచ్యుతానంద్ రెడ్డి ప్రోత్సాహం

**PPL టీమ్-11కు టీ-షర్ట్స్ అందజేత --**

**యువతకు అండగా కాంగ్రెస్ నాయకత్వంలి**



బోథ్ నియోజకవర్గంలో యువతలో క్రీడాస్ఫూర్తిని ప్రోత్సహించే దిశగా కాంగ్రెస్ యువనేత అలపాటి అచ్యుతానంద్ రెడ్డి మరోసారి తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామీణ స్థాయిలో యువతకు ప్రోత్సాహం అందిస్తూ నిర్వహించబడుతున్న ౹ూూ (ూశీఎష్ట్రవతీఖ ౹ూతీవఎఱబఎ ౹ూఝుస్త్రబవ) క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న౹ూూ టీమ్-11కు టీ-షర్ట్స్‌ను స్పాన్సర్ చేసి యువత అభినందనలు పొందుతున్నారు.

ఇదివరకే నిర్వహించిన దీూూ (దీశీఫ్ష్ట్ర౹ూతీవఎఱవతీ ౹ూఝుస్త్రబవ) టోర్నమెంట్‌కు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సుమారు రూ.50000 వేల విలువైన బహుమతులను అందించి క్రీడాకారులకు అండగా నిలిచిన కాంగ్రెస్ నాయకులు మరియు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి ఈసారి కూడా యువతకు ప్రోత్సాహం అందిస్తూ క్రీడా అభివృద్ధికి తన వంతు సహకారం అందించారు.

ఈ సందర్భంగా అలపాటి అచ్యుతానంద్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు. యువత శక్తి సమాజ అభివృద్ధికి ఎంతో కీలకమని, వారికి అవసరమైన ప్రోత్సాహం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.లి

లీూూ నిర్వాహకులు మాట్లాడుతూ, యువత అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి , టోర్నమెంట్ విజయవంతానికి ఆయన అందించిన సహకారం ఎంతో దోహదపడిందని తెలిపారు. క్రీడల ద్వారా యువతను మంచి మార్గంలో నడిపించే ఇటువంటి నాయకత్వం సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, యువకులు, నిర్వాహకులు మరియు స్థానిక ప్రజలు అలపాటి అచ్యుతానంద్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్వర్ణ గిరిలో శ్రీ స్వామివారి నిత్య కళ్యాణోత్సవం

భువనగిరి మే 13( విజన్ ఆంధ్ర ): భువనగిరి పట్టణ సమీపంలోని స్వర్ణ గిరి పవిత్ర క్షేత్రంలో ఉదయం 10:30 లకు విశ్వేశ్వరుడైన శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించినారు. శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించి ఆనంద పరవశులైనారు. స్వామి వారి ఆశీస్సులను భక్తులు పొందినారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

ముధోల్: మే 13:విజన్ ఆంధ్ర. ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు హామీ జోరుగా కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ ఈవో అన్వర్ అలీ పనులు జరిగే ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కూలీలు ఉదయం వచ్చి పనులను తొందరగా చేసుకొని వెళ్లాలన్నారు. ఎండ తీవ్రత కారణంగా జాగ్రత్తలు పాటించాలని కూలీలకు సూచించారు. కొలతల ప్రకారం పనులను చేయాలన్నారు. అనంతరం కూలీల హాజరు పట్టికను పరిశీలించి సిబ్బందికి పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు

## ఇందిరమ్మ ఇండ్ల బ్ధిదారులకు సడలింపు

**- ఇందిరమ్మ ఇండ్ల బ్ధిదారులకు సడలింపు**

**- స్లాబ్ పూర్తయితే తుది బిల్లు...**

**- సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కండి...**

**- ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్**

కారేపల్లి,మే13(విజన్ ఆంధ్ర) : స్లాబ్ పూర్తిచేసిన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదుపరి పనులను పూర్తి చేసి సామూహిక గృహప్రవేశాలకు సిద్ధం కావాలని ఎంపీడీవో మల్లెల రవీంద్రపసాద్ తెలిపారు.బుధవారం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో కొంత సడలింపును లబ్ధిదారులకు కల్పించిందని,ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు.ఎవరైతే స్లాబు పూర్తి చేశారో,ప్లాస్టింగ్,వైట్ వాషింగ్ పనులు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇండ్లకు ప్రభుత్వం సామూహిక గృహప్రవేశాల కార్యక్రమం చేపట్టనుందని అన్నారు.ఈనెల 25వ తారీకు లోపు బయట వైపు ప్లాస్టింగ్,ప్రధాన ద్వారం,వైట్ వాష్ పనులను పూర్తి చేసుకున్న లబ్ధిదారులు తుది బిల్లుకు అర్హులుగా సడలింపునిచ్చిందని, వీరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున సామూహిక గృహప్రవేశాలు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని,ఈ ఇండ్లకు తుది బిల్లులను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయనందున్నారు. లబ్ధిదారులు త్వరితగతిన పనులను పూర్తి చేసి గృహప్రవేశాలకు సిద్ధం కావాలన్నారు.అలాగే ఉపాధి హామీ పనులను సైతం ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని,ఉపాధి హామీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు వందరోజుల పనులను వినియోగించుకోవాలన్నారు.పంట పొలాలలో, గ్రామాలలో చెత్త మిగిలిన అవశేషాలను ఎవరూ కూడా కాల్చకూడదని,వీటి ద్వారా పంటలకు నిప్పంటుకొని రైతులకు,స్థానిక ప్రజలకు తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని మిగిల్చుతున్నాయని అన్నారు.ఎవరైనా ఇలాంటి పనులు చేపడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోబడతాయని ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు.





## వంచ మోహన్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించిన మాజీ జెడ్పీటిసి

లింగాల గణపురం మే 13 (విజన్ ఆంధ్ర) జనగామ జిల్లా లింగాల గణపురం మండలం వనపర్తి గ్రామంలో పర్యటించిన మాజీ జెడ్పీటిసి సభ్యులు కాంగ్రెస్ జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు గుడి వంశీధర్ రెడ్డి గ్రామంలో ఇటీవల మరణించిన స్వర్గీయ వంచ మోహన్ రెడ్డి దశదిన కార్యక్రమానికి హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్, మండల నాయకులు, గ్రామనికి చెందిన నాయకులు ఉన్నారు.

## చింతకాని మండల కాంగ్రెస్‌కు నూతన సారధి

### :: మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా గోపి యాదవ్ బాధ్యతల స్వీకారం..!

చింతకాని, మే 13, విజన్ ఆంధ్ర :... పార్టీ జెండాను భుజాన వేసుకొని మోసిన వ్యక్తికి పట్టం కట్టారు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. చింతకాని మండల కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా కన్నెబోయిన గోపి యాదవ్ బాధ్యతలు చేపట్టారు. మత్కేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు బాధ్యతలు అప్పగించగా, మండల శ్రేణులు ఘనంగా సన్మానించారు. 18 ఏళ్లు సేవలందించిన అంబటి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. బస్వాపురం కోదండ రామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం గోపి యాదవ్ బాధ్యతలు స్వీకరించారు. మల్లు భట్టి విక్రమార్క, మల్లు నందిని విక్రమార్క దంపతులకు కృతజ్ఞతలు తెలిపిన గోపి యాదవ్, ప్రజాసేవకే తన ప్రాధాన్యతని, కార్యకర్తలను కలుపుకొని పార్టీని బలోపేతం చేస్తానని, చింతకాని అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మడుపల్లి భాస్కర్ గౌడ్, కొప్పుల గోవింద రావు, బందెల నాగార్జున, కూరపాటి కిషోర్, కూరపాటి తిరీష, తిరుపతి గోవిందరావు, కన్నెబోయిన సీతారామయ్య, మరీదు రామకృష్ణ, పర్చగాని సతీష్, కొర్లపాటి అంజి, షాజహాన్, కుక్కల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నిర్మాణంలో ఉన్న ఇంజనీరింగ్ కళాశాల, ఎల్లమ్మ చెరువు కట్టపై గ్లాస్ బిడ్జిని సందర్శించిన విద్యార్థులు

హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 13 : స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాల మేరకు, యూనివర్సిటీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేసి విద్యార్థులను సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలంలోని ఉమ్మాపూర్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న నూతన ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణం మరియు ఎల్లమ్మ చెరువుకు ఫీల్డ్ ట్రిప్‌గా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులను తీసుకెళ్లారు. యూనివర్సిటీ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయడంతో విద్యార్థులను తీసుకెళ్లామన్నారు. విద్యార్థులు చదువుపై మరింత దృష్టి సారించేలా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థులు స్థానిక మంత్రి పొన్నం ప్రభాకర్కి వైస్ ఛాన్సలర్ ఉమేష్ కుమార్ మరియు



రిజిస్ట్రార్ సతీష్ కుమార్ ల సహకారం మరియు ప్రోత్సాహానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దీంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడొద్దు: ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు



చేవెళ్ల, మే 13 (విజన్ ఆంధ్ర): నీట్ పరీక్ష పేపర్ లీకేజీ, అవినీతి ఆరోపణలు మరియు పరీక్షల నిర్వహణలో చోటుచేసుకున్న వైఫల్యాల నేపథ్యంలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల కార్యదర్శి మాల చందు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన 'విజన్ ఆంధ్ర' తో మాట్లాడుతూ... లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును నిర్లక్ష్యానికి గురిచేయడం దారుణమన్నారు. పరీక్షా వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం లోపించడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని పేర్కొన్నారు. నీట్ వంటి జాతీయ స్థాయి పరీక్షల్లో పేపర్ లీకేజీలు చోటుచేసుకోవడం కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని విమర్శించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుని, విద్యార్థులకు న్యాయం జరిగేలా విశ్వసనీయ పరీక్షా విధానాన్ని ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు

## అంజనిపుత్రుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**- మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు.**

**- చేగూర్ లో భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మిక శోభితం వైభవంగా అంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట.**

**- హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, మంత్రులు మహమూద్ అలీ,శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, జైపాల్ యాదవ్,నరేందర్ రెడ్డి.**

నందిగామ:మే 13(విజన్ ఆంధ్ర న్యూస్): అంజనిపుత్రుడు ఆంజనేయస్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆంజనేయ స్వామిని వేడుకున్నారు.రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం నందిగామ మండల పరిధిలోని చేగూర్ గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన అంజనేయస్వామి విగ్రవా ప్రతిష్ట నూతన దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక మాజీ పిఏసీఎస్ చైర్మన్ మామిళ్ల విఠల్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి హరీష్ రావు,ఉమ్మడి మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి,షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ లు ముఖ్యఅతిదులుగా హాజరై ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. గ్రామప్రజలు, యువకులు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తోపాటు మాజీ మంత్రులు మహమూద్ అలీ,శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎమ్మెల్యేలు జైపాల్ యాదవ్, నరేందర్ రెడ్డి, మాజీ ఎస్సిఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ళ శ్రీనివాస్,సభ్యులు రాంబాల్ నాయక్,స్థానిక మాజీ సర్పంచ్ మామిళ్ళ సంతోష విఠల్, నియోజకవర్గ స్థాయి నాయకులు,స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితుడి వరి పంట కోసుకుపోయిన ఘటనపై ఆగ్రహం

**-నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**- బాధిత కుటుంబాన్ని పరామర్శించిన**

**-డీబీఎఫ్ నిజానిర్ధారణ బృందం**

దౌల్తాబాద్,మే 13 (విజన్ ఆంధ్ర) : ఆరుకాలం శ్రమించి పండించిన వరి పంటను కోతకు సిద్ధమైన సమయంలో అర్ధరాత్రి కోసుకుపోయిన ఘటనపై నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం దౌల్తాబాద్ మండలం శేరిపల్లి బందారం గ్రామానికి చెందిన దళిత రైతు పొట్టోళ్ల ఎల్లయ్య కుటుంబాన్ని డీబీఎఫ్ నిజానిర్ధారణ బృందం పరామర్శించి ఘటనపై వివరాలు సేకరించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పి. శంకర్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన పొట్టోళ్ల ఎల్లం కుటుంబానికి సర్వే నంబర్ 264/52ఏలో ఉన్న 1.20 గుంటల అసైన్డ్ భూమిలో సాగుచేసిన వరి పంటను ఆధిపత్య వర్గానికి చెందిన పాతూరి నర్సింహారెడ్డి అర్ధరాత్రి సమయంలో కోసుకుపోయాడని ఆరోపించారు. ఎల్లం కుటుంబం గతంలో నరసింహారెడ్డి వద్ద జీతం పని చేస్తూ కొంత మొత్తాన్ని అప్పుగా తీసుకుందని, అనంతరం వడ్డీపై వడ్డీ వేసి రూ.11 లక్షలు చెల్లించాలని ఒత్తిడి తెచ్చాడని పేర్కొన్నారు. చట్టవిరుద్ధంగా దళిత కుటుంబానికి చెందిన అసైన్డ్ భూమిని కుదవ



పెట్టుకుని అన్యాక్రాంతానికి పాల్పడుతున్నాడని ఆరోపించారు. ఈ భూమిపై బాధిత కుటుంబం న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, భూమి దళిత కుటుంబానికే చెందుతుందని కోర్టు తీర్పు ఇచ్చిందని తెలిపారు. అనంతరం ప్రభుత్వం కూడా పట్టాదారు పాస్ పుస్తకాలను జారీ చేసిందన్నారు. 2025 సంవత్సరం నుంచి మూడు పంటలను బాధిత కుటుంబమే సాగు చేస్తోందని వెల్లడించారు. అయితే ఈ నెల 4 మరియు 7 తేదీల రాత్రి సమయంలో నిందితులు దొంగచాటుగా వచ్చి వరి పంటను కోసుకుపోయారని ఆరోపించారు. ఈ విషయమై దౌల్తాబాద్ ఎస్సైకి ఫిర్యాదు అందజేసినట్లు తెలిపారు. నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టంతో పాటు బీఎన్ఎస్ చట్టాల కింద కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కోసుకుపోయిన వరి పంటను తిరిగి బాధిత కుటుంబానికి అప్పగించాలని కోరారు. ఈ వ్యవహారంలో పోలీసులు నిర్లక్ష్యం కొనసాగిస్తే దళిత సంఘాలతో కలిసి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా కార్యదర్శి వేణు తదితరులు పాల్గొన్నారు.



**ఇన్చార్జి ఎంపీడీవో ను సత్కరించిన సర్పంచులు**

కారేపల్లి,మే13 (విజన్ ఆంధ్ర) కారేపల్లి మండల ఇన్చార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన మల్లెల రవీంద్ర ప్రసాద్ ను బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్పంచులు ఘనంగా సన్మానించారు. సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు సర్పంచులు ఇన్చార్జి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ ని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధిలో మాకు సహకరించి అన్ని విధాలుగా అభివృద్ధి జరిగేలా కృషి చేయాలని సర్పంచులు ఇన్చార్జి ఎంపీడీవోను కోరారు.అన్ని పంచాయతీలకు సమన్యాయం జరిగేలా చూస్తానని ఆయన ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## ముథోల్ లో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ముథోల్, మే 13:విజన్ ఆంధ్ర. ముథోల్ మండల కేంద్రమైన ముథోల్లోని వివిధ వార్డుల్లో పారిశుద్ధ్య పనులను ముమ్మరంగా చేపట్టారు. సర్పంచ్ షబానా బేగం ఏజాజుద్దీన్ ఆదేశానుసారం అయా వార్డుల్లోని మురికి కాలువలను శుభ్రం చేసి ఎప్పటికప్పుడు తీసిన మట్టిని తొలగించే పనులు చేపడుతున్నామని పంచాయతీ కార్యదర్శి అన్వర్ అలీ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెత్తాచెదారాన్ని ఇంటింటా తిరుగుతూ సేకరించి వాహనంలో తరలిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు తమవంతు బాధ్యతగా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో ప్రజల సహకారంతో పారిశుద్ధ్య పనులను పూర్తి చేయడానికి తమవంతుగా కృషి చేస్తామన్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం మురికి కాలువల్లో చెత్త వేయకుండా చెత్త బండిలోనే వేయాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

## షాపింగ్ కాంప్లెక్స్ వేలం పాటలు వాయిదా



కారేపల్లి,మే13 (విజన్ ఆంధ్ర) : గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన దుకాణ సముదాయాల వేలం పాటలు వాయిదా వేస్తున్నట్లు ఇంచార్జ్ ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ తెలిపారు.బుధవారం కారేపల్లి మండలం విశ్వనాథపల్లి గ్రామపంచాయతీ కారేపల్లి క్రాస్ రోడ్డులో గల మూడు షాపింగ్ కాంప్లెక్స్ లకు వ్యాపార పరంగా వ్యాపారాలు నిర్వహించేందుకు వేలంపాటలు నిర్వహించగా వేలం పాడుటకు పటాదారులు హాజరు కాలేదు. పాటాదారులు ఎవరు రాకపోవడంతో కొంత సమయం తర్వాత ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ వేలం పాటను వాయిదా వేస్తున్నట్లు వెల్లడించారు.కాగా మరల వేలంపాటను ఎప్పుడు నిర్వహిస్తారనేది త్వరలోనే వెల్లడిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజు,ఉప సర్పంచ్ బొమ్మల ధనమ్మ,సెక్రటరీ నాగలక్ష్మి,కారేపల్లి సెక్రెటరీ నెహ్రూ,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా జాతీయ రహదారి పనులు పూర్తి చేయాలి

**- అప్పా జంక్షన్ - మన్నెగూడ జాతీయ రహదారిపై సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం : ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

చేవెళ్ల, మే 13 (విజన్ ఆంధ్ర): అప్పా జంక్షన్ – మన్నెగూడ జాతీయ రహదారి -163 పనుల వల్ల ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సదుపాయాలు కల్పించాలని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. బుధవారం నేషనల్ హైవే ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాస్ రావును కలిసి చేవెళ్ల మండలంలోని ఖానాపూర్ గేట్, ఇంద్రారెడ్డి నగర్, నాంచేరి, ఖానాపూర్, ఘనపూర్, దేవరపల్లి, ఆలూరు గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన వివరించారు. రైతులు, కూలీలు, ప్రయాణికుల సౌకర్యార్థం అండర్‌పాస్‌లు, సర్వీస్ రోడ్లు, బస్ షెల్టర్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పరిష్కారాలు అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం, ఖానాపూర్ సర్పంచ్ సింధూరవెంకటేష్, నాంచేరి ఉ



పసర్పంచ్ పూర్ణచందర్, బీజేపీ నాయకులు గోటూరి జైశంకర్ గౌడ్, కుమ్మరి కృష్ణ, మోహన్ చవాన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాలిసెట్ పరీక్షలు - 94.07 శాతం హాజరు

బెల్లంపల్లి , మే 13 విజన్ ఆంధ్ర : రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణ మండలి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన పాలిసెట్--2026 ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. బెల్లంపల్లి, మంచిర్యాల, ఆసిఫాబాద్ కేంద్రాల్లో పరీక్షలను కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య నిర్వహించినట్లు పాలిసెట్ కోఆర్డినేటర్ డా. ఎం. దేవేందర్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 4,600 మంది పరీక్షార్థులకు గాను 4,327 మంది హాజరై 94.07 శాతం హాజరు నమోదైంది. బెల్లంపల్లి కేంద్రంలో 95.56 శాతం, మంచిర్యాలలో 93.28 శాతం, ఆసిఫాబాద్‌లో 94.12 శాతం హాజరు నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.
పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, వైద్య సదుపాయం, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎటువంటి మాల్‌ప్రాక్టీస్ ఘటనలు చోటుచేసుకోలేదని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను ప్రత్యేక అబ్జర్వర్



ఎ. కాంతయ్య పర్యవేక్షించగా, వివిధ కేంద్రాల అధికారులు సమన్వయంతో పరీక్షలు విజయవంతంగా నిర్వహించినట్లు వెల్లడించారు

## నాచారం గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన నూతన స్వాగత తోరణం ప్రారంభోత్సవం

**- జ్ఞాపకార్థం నిర్మించిన మన్నే కుటుంబ సభ్యులు**

**- పాల్గొన్న గ్రామస్తులు మరియు ఆలయ కమిటీ**

గజ్వేల్ నియోజకవర్గం, 13 మే 2026 (విజన్ ఆంధ్ర) : గజ్వేల్ నియోజకవర్గం వర్గల్ మండలం పరిధిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం (నాచారం గుట్ట) నూతనంగా నిర్మించిన స్వాగత తోరణం (తూప్రాన్ మండలం పోతరాజపల్లి కమాన్) ప్రారంభోత్సవం బుధవారం రోజు అంగరంగ వైభవంగా జరిగింది. కీర్తిశేషులు శ్రీమతి మరియు శ్రీ మన్నె రాజేశ్వరరావు – సరోజినీ దేవి జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ తోరణాన్ని అత్యంత సుందరంగా నిర్మించారు. ఈ నిర్మాణానికి సహకరించిన మన్నే అశోక్ కుమార్ – పుష్పలత దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి తోరణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో తన తండ్రి రాజేశ్వరరావు శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి స్వాగత తోరణాన్ని నిర్మించారని గుర్తు చేసుకున్నారు. అయితే, ఇటీవల రోడ్డు వెడల్పు పనుల కారణంగా పాత తోరణాన్ని తొలగించాల్సి వచ్చిందని, అందుకే మళ్లీ తమ తండ్రి జ్ఞాపకార్థం అదే స్థానంలో నూతన తోరణాన్ని



నిర్మించినట్లు తెలిపారు. శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, స్వామివారి కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ తమ కుటుంబంపై ఉండాలని వారు ఆకాంక్షించారు. అనంతరం అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన్నె కుటుంబ సభ్యులు అశోక్ విశాల్, అశోక్ క్రాంతి, మన్నె సుమన్, మన్నె రాజ్, మల్లె, మన్నె అనన్య, మన్నె అనైరా తో పాటు స్థానిక నాయకులు, పోతరాజపల్లి గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ లో నమోదు చేసుకోవాలి - ముథోల్ ఏఈవో సందేశ్

ముథోల్: 13మే:విజన్ ఆంధ్ర.:రైతులు వ్యవసాయ భూములకు సంబంధించిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ ల వివరాలను నమోదు చేసుకోవాలని ఏఈవో సందేశ్ బుధవారం చెప్పారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకుంటే వర్తిస్తుందన్నారు. పీఎం కిసాన్ సమృద్ధి, సబ్సిడీ రుణాలు, వచ్చే ఖరీఫ్ సీజన్ లో యూరియా యాప్ కు ఈ రిజిస్ట్రేషన్ ఎంతో ప్రాముఖ్యమైందని అన్నారు. ముఖ్యంగా రైతు భరోసా, రైతు బంధు పథకాలకు నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. రైతులు వ్యవసాయంలో ఏలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు ముథోల్ వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా ఉంటాం

కుల్కచర్ల, మే 13(విజన్ ఆంధ్ర): పేదింటి ఆడపడుచులకు అండగా ఉంటామని పటేల్ చెరువు తండా సర్పంచి శాంతిభాయి తెలిపారు. కుల్కచర్ల మండల పరిధిలోని పోటిగడ్డ తండాలో జరుగుతున్న ఆడపడుచు వివాహానికి పెళ్లి కానుకగా వంట సామాగ్రిని అందించారు. సర్పంచి మాట్లాడుతూ…తమ గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి పేదింటి ఆడపడుచుల వివాహాలకు పెళ్లి కానుకగా తమ వంతు సహాయం అందిస్తున్నామన్నారు. పెళ్లి కానుకగా ఒక క్వింటాలు సన్న బియ్యం, 15 కిలోల మంచి నూనె, 20 డబ్బాల మంచి నీటిని అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉప సర్పంచి గోపాల్ నాయక్, వార్డు సభ్యులు గంగాభాయి, గోపాల్, లక్ష్మి, రాము, తండా పెద్దలు తులసీరాం, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ భవన నిర్మాణానికి భూమిపూజ



మల్హర్, మే 13 విజన్ ఆంధ్ర : మలహర్ రావు మండల పరిధిలోని గాదంపల్లి గ్రామములో అంగన్‌వాడీ కేంద్ర భవన నిర్మాణానికి బుధవారం సర్పంచ్ బండారి నరసింహం ఘనంగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న పిల్లలు, గర్భిణీలకు మెరుగైన సేవలు అందించేందుకు ఈ భవనం ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మలహర్ రావు, జిల్లా యూత్ నాయకులు మండల రాహుల్, ఉప సర్పంచ్ తాళ్ళ రవీందర్, వార్డు సభ్యులు తాటికొండ కేశవ చారీ, పంచాయతీ కార్యదర్శి పెంచాల సతీష్, బియ్యాన్ని కుమార్, రాఘవ చారీ, సలీం తదితరులు పాల్గొన్నారు.

# బండి సాయి భగీరథను వెంటనే అరెస్టు చేయాలి

## తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నేత కొండు బానేష్ డిమాండ్

బెల్లంపల్లి మే 13 విజన్ ఆంధ్ర : కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్, కుమారుడు బండి సాయి భగీరథపై నమోదైన పోక్సో కేసులో వెంటనే అరెస్టు చేసి నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండు బానేష్ డిమాండ్ చేశారు.

హైదరాబాద్‌లోని పేట్ బషీరాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఈ నెల 8న మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు పోక్సో కేసు నమోదై ఐదు రోజులు గడిచినా ఇప్పటివరకు పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. పోక్సో కేసుల్లో నిందితుడిని వెంటనే అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన నిబంధనలు ఉన్నప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు.

గతంలో కూడా బండి సాయి భగీరథపై ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, దాడుల ఆరోపణలు వచ్చాయని పేర్కొన్నారు. ఈ కేసు నుంచి తప్పించుకునేందుకు బాధిత బాలికపై కౌంటర్ కేసులు నమోదు చేయడం దుర్మార్గమని అన్నారు. రాజకీయ, ఆర్థిక ప్రభావంతో కేసును మాఫీ చేయించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.




మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, బీజేపీ నాయకత్వం ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని బానేష్ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధిత బాలికకు భద్రత కల్పించడంతో పాటు కేసును నిష్పక్షపాతంగా విచారించాలని కోరారు. అలాగే కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

# విద్యార్థుల నమోదులో సర్పంచులు సహకరించాలి

**-- విద్యాశాఖ ఆధ్వర్యంలో " విద్యా వారోత్సవాలు"**

**-- ఆదర్శ పాఠశాలలో సర్పంచుల శిక్షణ కార్యక్రమం...**

కారేపల్లి,మే 11 (విజన్ ఆంధ్ర) బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడానికి సర్పంచులు తమ వంతు పాత్రను పోషించాలని సింగరేణి మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు అన్నారు.'తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో 'ప్రజాపాలన-ప్రగతి' ప్రణాళికలో భాగంగా బుధవారం మండల విద్యాశాఖ ఆధ్వర్యంలోఆదర్శ పాఠశాలలో మండల సర్పంచులకు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎంఈఓ జయరాజు మాట్లాడుతూ… తెలంగాణ ప్రభుత్వము ఆధ్వర్యంలో మే 11 నుండి 17 వరకు విద్య వారోత్సవాలను నిర్వహించడం జరిగిందని ఇందులో భాగంగానే విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పించుటకై సర్పంచులు తమ వంతు పాత్రను పోషించాలన్నారు. విద్యార్థులను పాఠశాలలకు ఆకర్షించడం,విద్యా ప్రమాణాలను పెంచడం కోసం ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన



విద్యతోపాటు, మధ్యాహ్న భోజనం వంటి కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందనీ అన్నారు. ముఖ్యంగా రాబోవు విద్యా సంవత్సరంలోవిద్యార్థుల నమోదును పెంచడం (బడిబాట),పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతోపాటు ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్,స్థానిక సర్పంచ్ మేదరి ప్రతాప్,దిశా కమిటీ సభ్యురాలు పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత,ప్రిన్సిపల్ ప్రేమ్ కుమార్,ట్రైనర్స్ శ్యామ్లాల్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య… డిఎల్పీఓ నాగరాజు…

బోధన్, మే 13 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని డిఎల్పీఓ నాగరాజు పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాలు కార్యక్రమాలలో భాగంగా బోధన్ అసెంబ్లీ నియోజకవర్గంలోని సర్పంచులకు, మున్సిపల్ వార్డు సభ్యులకు బోధన్ పట్టణంలోని లయన్స్ క్లబ్ ఆడిటోరియంలో మండల విద్యాధికారి నాగయ్య అధ్యక్షతన బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిఎల్పిఓ నాగరాజు విచ్చేసి మాట్లాడుతూ ప్రభుత్వ విద్య లక్ష్యం ప్రతి విద్యార్థికి నాణ్యమైన, జ్ఞానవంతమైన విద్య అందించడమేనన్నారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, డిజిటల్ విద్య, భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన విద్యా విధానం, సమాజాభివృద్ధిలో విద్య యొక్క ప్రాధాన్యత వంటి అంశాలపై ఆయన విపులంగా వివరించారు. అనంతరం బోధన్ మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ, విద్యా కార్యక్రమాల గురించి వివరించారు. ఒకటి నుండి 12వ తరగతి వరకు ఉచితనోట్,పాఠ్యపుస్తకాలు, రెండు జతల యూనిఫార్ములు,



మధ్యాహ్న భోజన పథకం, వారానికి మూడు రోజుల పాటు రాగిజావ, మూడు రోజుల పాటు ఉడికించిన కోడిగుడ్లు అందజేయడం జరుగుతోందన్నారు. అదేవిధంగా బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ విద్యార్థులకు ఉపకార వేతనాలు, ఏఎల్ఎమ్ ల్యాబ్‌లు, ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమం, 6నుండి 10వ తరగతి వరకు ఎల్ఈపీ, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ఆధారిత అభ్యసనం, విద్యార్థుల అభ్యసన లోపాలను గుర్తించేందుకు ఏఐ ఆధారిత విద్యా విధానాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి విద్యార్థికి వ్యక్తిగత అభ్యసన అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి పాఠశాలలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం జరుగుతోందని, రెండు నెలలకు ఒకసారి కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించి విద్యా ప్రమాణాలను మెరుగుపరచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పాఠశాలల సుందరీకరణ, త్రాగునీటి సౌకర్యాల కల్పన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు పేర్కొన్నారు. పట్టణ సీఐ వెంకటనారాయణ మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో విద్యార్థులకు పోలీసు శాఖ తరపున సైబర్ క్రైమ్, బాలల భద్రత, ఇతర సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇలియాస్ అలీ, బోధన్,సాలూర మండల ఎంపీడీవోలు కిషోర్, శ్రీనివాస్, రెంజల్ మండల ఎంపీఓలు, బోధన్, ఎడపల్లి, నవీపేట్, సాలూర మండలాల సీఆర్‌పీలు, సర్పంచులు, వార్డు కౌన్సిలర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేర చరిత్ర కలిగిన వ్యక్తులకు పోలీసుల కౌన్సిలింగ్

**- రౌడీ షీటర్లకు, సస్పెక్ట్ షీటర్లకు హెచ్చరికలు**

**- శాంతి భద్రతల పరిరక్షణనే లక్ష్యం**

**- ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్**

జన్నారం, మే 12 (విజన్ ఆంధ్ర) : శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా మంగళవారం రోజున జన్నా రం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కు, సస్పెక్ట్ షీటర్లకు ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గుర్రం ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ పాత కక్షలు, వ్యక్తిగత విబేధా లు, భూ తగాదాలు చిన్నచిన్న గొడవల కారణంగా నేరాలకు పాల్పడకుండా బాధ్యతాయుతంగా నడు చుకోవాలని ముఖ్యంగా యువత చెడు వ్యసనాల కు దూరంగా ఉండి సన్మార్గంలో నడవాలని సూచిం చారు. రౌడీ షీటర్ల కదలికలపై పోలీసుల నిఘా ని రంతరం కొనసాగుతుందని శాంతి భద్రతలకు భం గం కలిగించే విధంగా ప్రవర్తిస్తే ఎంతటి వారైనా చ ట్టపరమైన చర్యలు తప్పవని కఠినంగా హెచ్చరిం చారు. గ్రామాలలో అనుమానాస్పద వ్యక్తులు ఎవ రైనా కనిపించిన లేదా నేర కార్యకలాపాల గురించి



తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందిం చాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణనే లక్ష్యం గా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఆయన తెలిపారు. అనంతరం నేర చరిత్ర కలిగిన 10 మంది వ్యక్తుల ను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు.



# నీట్ పరీక్షా విధానంపై సమగ్ర విచారణ జరిపించాలి -ఆర్టీఐ ఫోరమ్ నాయకులు

మల్హర్, మే13 విజన్ ఆంధ్ర : నీట్-2026 పేపర్ లీకేజీ దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తోందని యునైటెడ్ ఫోరమ్ ఫర్ ఆర్టీఐ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, కో-కన్వీనర్ చింతల కుమార్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలో వారు మాట్లాడారు.రాజస్థాన్‌లోని సికర్ ప్రాంతం నుండి వాట్సాప్, టెలిగ్రామ్ ద్వారా ప్రశ్నాపత్రం లీకైందని వారు ఆరోపించారు. పరీక్ష నిర్వహణలో విఫలమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ)ను వెంటనే ప్రక్షాళన చేయాలన్నారు. పేద విద్యార్థులు కష్టపడి చదువుతుంటే, డబ్బు, కోచింగ్ మాఫియా ప్రశ్నాపత్రాలను చేజిక్కించుకోవడం దారుణమన్నారు. దీనిపై సిట్టింగ్ సుప్రీంకోర్టు న్యాయమూర్తితో విచారణ జరిపించి, బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వేనాచారి పాల్గొన్నారు.

# విద్యా వారోత్సవాల్లో మెరిట్ విద్యార్థులకు సన్మానం

బెల్లంపల్లి, మే 13 విజన్ ఆంధ్ర బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా బుధవారం మెరిట్ విద్యార్థులను సన్మానించారు. డిగ్రీలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ అభినందించి సత్కరించారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా కళాశాలలో అందుబాటులో ఉన్న బీఏ హానర్స్, ఏఈడిపి వంటి కొత్త కోర్సులపై ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఆర్ఆర్ఆర్ కన్వెన్షన్ హాలులో సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లకు కరపత్రాలు పంపిణీ చేసి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్, వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సూపరింటెండెంట్, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యలను పరిశీలిస్తున్న కౌన్సిలర్ నరసింహా

భువనగిరి మే 13( విజన్ ఆంధ్ర): భువనగిరి మున్సిపల్ పరిధిలోని సింగనగూడెం కాలనీలో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లకు స్థానిక కౌన్సిలర్ బొంతల నర్సింగరావు. ఈ వేసవికాలంలో ప్రజలకు నీటి సమస్య రాకూడదని ముందు జాగ్రత్తగా నీటి సరఫరా కొరకు ప్రత్యేక నీటిపై లైనులను ఏర్పాటు చేయడానికి దగ్గరుండి అట్టి పనులను పర్యవేక్షించినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తనపై నమ్మకం ఉ ంచి నన్ను గెలిపించిన ఈ వార్డ్ ప్రజలకు ఈ వేసవికాలంలో ఎలాంటి నీటి సమస్య రాకుండా మున్సిపల్ సహకారంతో బోర్లను కడిగించడం వాటర్ పైప్ లైన్లను వేయించడం తన బాధ్యతగా తీసుకొని ముందుకు సాగుతున్నానని తెలిపారు. ఈ వార్డు ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే మున్సిపల్ అధికారులతో మరియు స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డితో చర్చించి సమస్యను పరిష్కరించడానికి ముందుకు సాగుతానని తెలిపారు.



# నీట్ అక్రమాలపై 'మల్హార్' ఆర్టీఐ నిరసన

**పేద విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడొద్దు!**

మల్హర్, మే 13 విజన్ ఆంధ్ర : నీట్ పరీక్ష నిర్వహణలో జరుగుతున్న వరుస అవకతవకలపై ఆర్టీఐ మల్హర్ రావు మండల కన్వీనర్ బండి సుధాకర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం తాడిచర్లలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో కాశిపేట పోచయ్య, ఇందారపు దావిద్ రాజ్ లతో కలిసి ఆయన మాట్లాడారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివిన పేద, మధ్యతరగతి విద్యార్థుల జీవితాలను పరీక్షల్లో పారదర్శకత లోపం వల్ల అంధకారంలోకి నెట్టేస్తున్నారని ఆవేదన చెందారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి విచారణ జరపాలని డిమాండ్ చేశారు. కష్టపడి చదివిన ప్రతి విద్యార్థికి న్యాయం జరిగే వరకు పోరాడతామన్నారు. "విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలి -- ప్రతిభకు న్యాయం చేయాలి" అంటూ ఈ సందర్భంగా వారు గట్టిగా నినాదాలు చేశారు.

# దైవ స్వరూపిణి అనసూయ మాత..!

*- వైభవంగా దివ్య సంస్మరణ సభ*

*- ఆలయ నమూనా ఆవిష్కరణ*

జహీరాబాద్ మే 13 (విజన్ఆంధ్ర) : గత ఆరు దశాబ్దాలుగా భక్తులకు సేవలందిస్తూ "మానవ సేవే మాధవ సేవ" అనే ధ్యేయంతో జీవితాన్ని అంకితం చేసిన బర్దిపూర్ మాతృమూర్తి అనసూయ మాత దైవ స్వరూపిణి అని వివిధ ఆశ్రమాల మఠాధిపతులు, పీఠాధిపతులు కొనియాడారు. బుధవారం బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో అనసూయ మాత దివ్య సంస్మరణ సభను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఉ దయం అనసూయ మాత ఆనంద నిలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, మహా రుద్రాభిషేకం, మంగళహారతిని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయం వద్ద పాదుకలను ప్రతిష్ఠించి మహా మంగళహారతి నిర్వహించి భక్తులకు దర్శనాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఆలయ నమూనాను ఆవిష్కరించారు. దివ్య ధర్మసభలో



వివిధ ప్రాంతాల పీఠాధిపతులు అవధూత గిరి మహారాజ్, సిద్ధేశ్వరానందగిరి మహారాజ్, సంగ్రామ్ మహారాజ్, వీరేశ్వర శివాచార్య పాల్గొని అనసూయ మాత సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఉజువల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సభలో వక్తలు మాట్లాడుతూ... అనసూయ మాత తన జీవితమంతా పేదలకు విద్యాదానం, వృద్ధాశ్రమ సేవలు, ఉచిత వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రికి ఉచిత స్థలం అందించడం, నిత్య అన్నదానం, భక్తులకు ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తూ తల్లిలా అందరికీ అండగా నిలిచారని పేర్కొన్నారు. భక్తులను ధర్మ మార్గంలో నడిపిస్తూ సంప్రదాయాల పరిరక్షణకు అమ్మవారు చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అమ్మవారి ఆశయాలను కొనసాగిస్తూ భక్తులకు మరింత సేవలందిస్తామని ట్రస్ట్ చైర్మన్ అల్లాడి వీరేశం తెలిపారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు పొందారు. బర్దిపూర్ దత్తగిరి ఉత్సవ కమిటీ సభ్యులు విస్తృత ఏర్పాట్లు చేసి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.



# ప్లానర్స్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవం

భువనగిరి మే 13( విజన్ ఆంధ్ర ) : భువనగిరి పట్టణంలోని జగదేవపూర్ చౌరస్తా కూనూర్ గ్రామానికి చెందిన పాశం ధనుష్ కి చెందిన ప్రముఖ ప్లానర్స్ నూతన కార్యాలయాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదగా ప్రారంభించినారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత ప్రభుత్వా రంగాలలోనే కాక ప్రైవేట్ రంగాలలో కూడా ముందుకు సాగాలని, అందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ ఛైర్పర్సన్ తంగేళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, వైస్ ఛైర్పర్సన్ పోతంశెట్టి మంజుల వెంకటేష్, పట్టణ,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా సేవలు అందిస్తాం: కౌన్సిలర్ మంగలి కళ్యాణియాదగిరి

చేవెళ్ల, మే 13 (విజన్ ఆంధ్ర): ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను తప్పకుండా నెరవేర్చుతామని చేవెళ్ల మున్సిపాలిటీ 18వ వార్డు కౌన్సిలర్ మంగలి కళ్యాణియాదగిరి తెలిపారు. 18వ వార్డుకు చెందిన దాసరి లక్ష్మి కుమార్తె వివాహానికి అవసరమైన పుస్తెమెట్టలను బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... వార్డు ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని, అవసరమైన ప్రతి కుటుంబానికి తమ వంతు సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసానికి తగిన విధంగా సేవలు కొనసాగిస్తూ ఎన్నికల్లో చేసిన హామీలన్నింటినీ అమలు చేస్తామని స్పష్టం చేశారు.



# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా నిర్వహించాం

## లబ్ధిదారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు సరికాదు: చైర్‌పర్సన్ దావ స్వాతి

బెల్లంపల్లి, మే 13 విజన్ ఆంధ్ర :బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశాల మేరకు పట్టణంలోని స్థానిక పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లక్కీ డ్రా కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ దావ స్వాతి పాల్గొన్నారు. సబ్‌కలెక్టర్ మనోజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పరిధిలోని అర్హులైన నిరుపేదలకు ఇళ్ల కేటాయింపు చేపట్టారు.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దావ స్వాతి మాట్లాడుతూ లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఇల్లు రాని అర్హులైన వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇల్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు.



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు పూర్తిగా పారదర్శకంగా జరిగింది. తహసీల్దార్, పోలీస్, రెవెన్యూ, మున్సిపల్ సిబ్బంది సమక్షంలో ప్రక్రియ నిర్వహించామని చెప్పారు. రాజకీయ లబ్ధి కోసం కొందరు బీఆర్ఎస్ కౌన్సిలర్లు నాయకులు, గొడవలకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో దళారులను నమ్మి డబ్బులు ఇచ్చిన వారు వెంటనే తిరిగి తీసుకోవాలని సూచించారు. ఎవరైనా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడితే తమ దృష్టికి తీసుకురావాలని, బాధితులకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# పది పూర్తి చేసిన విద్యార్థులు తాడిచర్ల కళాశాలలో చేరాలి

## - సర్పంచ్ బండి స్వామి

మల్హర్, మే 13 విజన్ ఆంధ్ర : మండల కేంద్రంలోని తాడిచెర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత రెండు రోజులుగా ప్రారంభమైన తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక విద్యా వారోత్సవాల్లో భాగంగా మూడవ రోజు తాడిచెర్ల జూనియర్ కళాశాల అధ్యాపకులతో కలిసి స్థానిక సర్పంచ్ బండి స్వామి ఈ సంవత్సరం పదవ తరగతి పాస్ అయిన విద్యార్థులు ఎవరు కూడా డ్రాప్ అవుట్ కాకుండా స్థానిక కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరాలని కోరారు. విద్యార్థినుల తల్లిదండ్రులు అమ్మాయిలను తప్పకుండా పై చదువులు చదివించాలని చదువు మానేయకుండా చూడాలని కోరారు. ఈ సంవత్సరం తాడిచర్ల జూనియర్ కళాశాల ఇంటర్ వార్షిక పరీక్షల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానం పొందినందుకుగాను కళాశాల ప్రిన్సిపాల్ విజయదేవి,



అధ్యాపకులను అభినందించారు. పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,అధ్యాపకులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా నిలిచిన పెద్దవేడు సర్పంచ్

## - పూస్తే మెట్టెలు బహుకరించి మాట నిలబెట్టుకున్న మహిళా ప్రజాప్రతినిధి రాజ సులోచన

షాబాద్ మే 13(విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో మహిళా సర్పంచ్ రాజ సులోచన తన మాటను నిలబెట్టుకుని గ్రామ ప్రజల ప్రశంసలు అందుకున్నారు. గ్రామంలో నిర్వహించిన ఓ శుభకార్య సందర్భంలో ఇచ్చిన హామీ మేరకు పూస్తే మెట్టెలను బహుకరించి అందరి మనసులు గెలుచుకున్నారు. గ్రామ ప్రజల సంక్షేమం, సంప్రదాయాల పరిరక్షణకు కట్టుబడి ఉంటానని ఎప్పటికప్పుడు చెబుతూ వస్తున్న సర్పంచ్ రాజ సులోచన, చెప్పిన మాటను కార్యరూపంలో చూపించి ఆదర్శ ప్రజాప్రతినిధిగా నిలిచారు. ఆమె చేసిన ఈ కార్యక్రమం గ్రామ మహిళల్లో ఆనందాన్ని నింపింది. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ, సర్పంచ్ రాజ సులోచన ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో



ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్నారని కొనియాడారు. ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెడుతున్నారని పేర్కొన్నారు. మహిళా సర్పంచ్‌గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ ప్రజల మన్ననలు పొందుతున్న రాజ సులోచన, తాజాగా పూస్తే మెట్టెల బహుకరణతో మరోసారి తన ప్రత్యేకతను చాటుకున్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో అవకతవకలు

## సర్వే చేయకుండా లబ్ధిదారుల ఎంపిక చేశారంటూ నిరుపేదల ఆవేదన

బెల్లంపల్లి మే 13 విజన్ ఆంధ్ర : బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్ హాల్లో బెల్లంపల్లి ఎమ్మార్వో కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల లక్కీ డ్రా సమావేశానికి సబ్ కలెక్టర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ కమిషనర్,కౌన్సిలర్లు హాజరయ్యారు.

ఈ లక్కీ డ్రా పంపిణీ కార్యక్రమం వివాదాస్పదంగా మారింది. ఇల్లు దక్కని పలువురు నిరుపేదలు ఆవేదన వ్యక్తం చేస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. అర్హులైన పేదలను పక్కనపెట్టి అనర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించారని వారు తీవ్ర ఆరోపణలు చేశారు. లబ్ధిదారుల ఎంపికలో అధికారులు సరైన విచారణ నిర్వహించలేదని,



సమగ్ర సర్వే చేపట్టకుండా తొందరపాటుగా జాబితాలను సిద్ధం చేశారని వారు విమర్శించారు.

ఇప్పటికే సొంత ఇండ్లు కలిగిన వారు, ప్రభుత్వ ఉద్యోగులు, అంగన్‌వాడీ టీచర్లు, సింగరేణి ఉద్యోగులు, ఆర్థికంగా బలమైన వ్యక్తులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇందిరమ్మ ఇళ్ళు కేటాయించారని డబ్బులు, పలుకుబడి ఉన్నవారికే ఇళ్లు దక్కాయని వారు ఆరోపించారు.

తాము ఎన్నో ఏళ్లుగా కిరాయి ఇళ్లలో నివసిస్తూ పేదరికంలో జీవనం సాగిస్తున్నప్పటికీ తమ పేర్లు జాబితాలో లేకపోవడం తీవ్ర అన్యాయమని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అయినా నిజమైన పేదలకు న్యాయం జరుగుతుందని ఆశించామని, కానీ చివరకు ఆర్థికంగా బలమైనవారికే ఇళ్లు దక్కడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు.

అధికారులు అర్హుల జాబితాను మరోసారి సమగ్రంగా పరిశీలించి నిజమైన నిరుపేదలకు న్యాయం చేయాలని బాధితులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు.

# ప్రజా పాలన వారోత్సవాల్లో పాల్గొన్న సర్పంచ్





ఏప్రిల్ గూడూరు ఏప్రిల్ 13 (విజన్ ఆంధ్ర) గ ూ డ ూ ర ు గ్రామపంచాయతీ పరిధిలోని జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాల లో నిర్వహించిన ప్రజా పాలన వారోత్సవాల్లో భాగంగా విద్య వారోత్సవాలు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించగా అట్టి కార్యక్రమంలో పాల్గొన్న లిగూడూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ వాంకుడోత్ సునీత కొమ్మాలు నాయక్ పాల్గొన్నారు వారితోపాటు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు...

# పేకాట స్థావరంపై ఆకస్మిక దాడి



లక్షెట్టిపేట, మే 13, ( విజన్ ఆంధ్ర ) పట్టణంలోని బాలాజీ లాడ్జిలో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారన్న పక్క సమాచారంతో సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్ , పోలీస్ సిబ్బంది తో కలిసి లాడ్జిపై ఆకస్మిక దాడి చేసి ఆరుగురు నిందితులపై కేసు నమోదు చేశారు. పట్టుబడ్డ ఆరుగురిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలిలా ఉన్నాయి. పట్టుబడ్డ నిందితులను నరేందుల సతీష్, రాందేని తిరుపతి, హేమంత్ కుమార్, ఏ సమ్మయ్య, ఏం హనుమంతరావు, సయ్యద్ అబ్బాస్, నల్మాస్ మణిదీప్ లుగా గుర్తించారు. నిందితుల వద్ద నుండి వద్ద నుండి యాభై రెండు పేక ముక్కలు, ఒక లక్ష ఇరవై వేల ఏడువందల డెబ్బై రూపాయల నగదు, ఆరు మొబైల్ ఫోన్స్, టి ఎస్ 19 హెచ్ 5838 నంబర్ గల స్కూటీ తో పాటు ఇతర సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.. ఆరుగురు నిందితులతో పాటు లాడ్జి యజమాని పై కూడా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గోపతి సురేష్ తెలిపారు.

# పేద ప్రజలకు తనవంతు సహాయం చేస్తా: గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి

## - వివాహానికి పూస్తే మెట్టెలు బహుకరణ



షాబాద్, మే 13 (విజన్ ఆంధ్ర) షాబాద్ మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ ఇంచార్జి గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి మరోసారి తన సేవా భావాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన ఓ నిరుపేద కుటుంబంలో జరగనున్న వివాహానికి అవసరమైన పూస్తే మెట్టెలను బుధవారం బహుకరించి ఆ కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచారు. ఈ సందర్భంగా గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ... గ్రామంలోని పేద ప్రజలకు ఎప్పుడూ తనవంతు సహాయం అందిస్తానని తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఇబ్బంది పడుతున్న కుటుంబాలకు అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. వివాహం వంటి శుభకార్యాల్లో సహాయం చేయడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని అన్నారు. పూస్తే మెట్టెలను అందుకున్న కుటుంబ సభ్యులు గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సహాయం తమకు ఎంతో ఉపయోగపడిందని, ఆయన ఎల్లప్పుడూ ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామి అవుతున్నారని కొనియాడారు. గ్రామ ప్రజలు కూడా గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలను అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా గుర్రాల విష్ణు వర్ధన్ రెడ్డి కుటుంబ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీ కంఠ మహేశ్వరస్వామి కల్యాణం

## ---- బోనాలు సమర్పిస్తున్న మహిళలు



యాదాద్రి మే 13 వలిగొండ ( విజన్ ఆంధ్ర) శ్రీ కంఠమహేశ్వరస్వామి కల్యాణాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని మాందాపురం గ్రామంలో శ్రీ కంఠమహేశ్వరస్వామి సురమాంబదేవి, శ్రీ వనంఎల్లమ్మ తల్లి, వనం మైసమ్మతల్లి దేవతల ఆలయ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో మహిళలు డబ్బు చప్పుల్ల శివసత్తుల పూనకాలతో శ్రీ కంఠమహేశ్వరస్వామి ఆలయం వద్ద పెద్ద ఎత్తున బోనాలతో వెళ్లి నైవేద్యం సమర్పించారు. ఉదయం నుంచే స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గౌడ కులస్థులు మోకు ముస్తాదులకు పూజలు నిర్వహించారు. స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని తిలకించేందుకు మాందాపురంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో రావడంతో గ్రామంలో సందడి నెలకొంది.. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దంతూరి యాదమ్మ అంజనేయులు గౌడ్. మండల నాయకులు గ్రామ నాయకులు గౌడ సంఘం సభ్యులు కుల బాంధవులు భక్తులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# కాంగ్రెస్ పాలనలో రైతులు కష్టాలు నష్టాల పాలవుతున్నారు



హుస్నాబాద్ విజన్ ఆంధ్ర మే 13 : కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు కష్టాలు నష్టాల పాలవుతున్నారని రైతుల సమస్యలు పట్టించుకోకుండా నిర్లక్ష్యం చేస్తుందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ బిఆర్ఎస్ పార్టీ ఆరోపించింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ మాది రైతుల ప్రభుత్వం అని పదే పదే గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ కనీసం రైతులు కష్టపడి అనేక పెట్టుబడులు పెట్టి పండించిన పంటను అమ్ముకుందామనుకుంటే అడుగు అడుగున అనేక ఇబ్బందులు ఎదుర్కోవలిసి వస్తుందన్నారు. ప్రభుత్వనికి ముదస్తు ప్రణాళిక లేక పోవడంతోనే రైతులకు అనేక సమస్యలు వస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నాణ్యమైన గన్ని సంచులు అందించలేక పోతుందన్నారు. మొక్క జొన్న రైతులు గన్ని సంచులను కొనుగోలు చేసుకొనే పరిస్థితి వచ్చిందన్నారు. హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం కొనుగోలు చేసిన మొక్క జొన్నలకు దాదాపు ఏడు కోట్ల రూపాయల వరకు రైతులకు బకాయలు చెల్లించాలన్నారు. కొనుగోలు చేసిన వాటికీ బకాయలు చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు. లేకుంటే రైతుల పక్షాన నిలపడి పోరాటం చేస్తామన్నారు.

# భార్య కాళ్లు నరికిన కిరాతక భర్త



చౌటాకూర్ మే 13 ( విజన్ ఆంధ్ర ) మండలం గంగోజిపేట గ్రామంలో ఆలస్యంతగా ఓ అమానుష ఘటన వెలుగు చూసింది. అనుమానం పెనుభూతంగా మారింది. భార్యాభర్తల మధ్య ఏర్పడ్డ మనస్పర్ధలతో భార్యపై కోపాన్ని పెంచుకున్న భర్త విచక్షణరహితంగా తన భార్య పై గొడ్డలితో దాడి చేసిన ఘటన ఆ గ్రామాన్ని ఉలిక్కిపడేలా చేసింది. కట్టుకున్న భర్త సర్వస్వమని పుట్టింటి నుంచి మెట్టింటికి వచ్చిన ఆ ఇల్లాలిపై కర్కషత్వాన్ని ప్రదర్శించాడు ఓ కసాయి భర్త. మూడుముళ్ల బంధం ఏడడుగుల అనుబంధాన్ని మర్చిపోయి మృగంలా ప్రవర్తించాడు. తాళి కట్టిన భర్త యముడిలా మారుతాడని అమాయకురాలు ఊహించలేకపోయింది. పెళ్లయిన 20 ఏళ్ల తర్వాత భార్యపై అనుమానాన్ని పెంచుకున్నాడు. ఆ అనుమానవే అతన్ని దహించివేస్తుంది. దీంతని గత కొద్ది రోజులుగా ఇరువురు భార్యాభర్తల మధ్య మనస్పర్ధలు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే తరచూ ఇరువురు గొడవపడేవారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి వేళ గాఢ నిద్రలో ఉన్న తన భార్య వీరమణి కాళ్లపై గొడ్డలితో దాడి చేశాడు. ఒక్కసారిగా తన భర్త దాడి చేయడంతో షాక్కు గురైన వీరమణి కేకలు వేయడంతో ఇరుగుపొరుగు వారు మేల్కొని ఘటన స్థలికి చేరుకున్నారు. ఇది గమనించిన కుమ్మరి దుర్గయ్య అక్కడినుండి తప్పించుకొని పారిపోయాడు. తీవ్ర గాయాలతో రక్తస్రావం అవుతుండడంతో స్పృహ కోల్పోయి చలనం లేకుండా పడి ఉన్న వీరమణిని గమనించిన స్థానికులు పోలీసులకు అలాగే వారి కుమారుడికి సమాచారాన్ని అందించారు. అనంతరం విరమణిని అంబులెన్స్ వాహనంలో హుటాహుటిన హైదరాబాద్ లోని అమీర్ పేటలో ఉన్న వెల్నెస్ హాస్పిటల్ కు మెరుగైన వైద్య చికిత్సల కోసం తరలించారు. ప్రస్తుతం క్షతగాత్రులు విరమణి ఆరోగ్యం నిలకడగా ఉందని బాధితురాలి కుమారుడు తెలిపారు. ఈ ఘటనపై జోగిపేట సి.ఐ అనిల్ కుమార్ ఘటన స్థలికి చేరుకుని ఘటన తీ ం ు న ు పరిశీలించారు. విరమణి పై దాడికి ఉపయోగించిన వ ం ూ ణ ఆయుధాలను ఇంటి వెనుక ఉన్న పొదల్లో గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. అనంతరం చుట్టుపక్కల వారితో మాట్లాడి వివరాలు ఆరా తీశారు. ఈ అమానుష సంఘటనపై బాధితురాలి కుమారుడు పుల్కల్ పోలీసులను ఆశ్రయించి తన తండ్రి కుమ్మరి దుర్గయ్య పై పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. బాధితురాలి కుమారుడి పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దుర్గయ్యను రిమాండ్ కు తరలించేందుకు చర్యలు చేపట్టారు.

# మద్యం మాఫియాతో చేతులు కలిపిన ఎక్సైజ్ శాఖ...

- ⇨ సమయపాలన పాటించని బయ్యారం శ్రీ సాయి వైన్స్
- ⇨ ఎమ్మార్పీ కి మంగళం.. క్వార్టర్ పై 30 రూపాయలు అదనం ..
- ⇨ రెచ్చిపోతున్న మద్యం సిండికేట్ వ్యాపారులు..
- ⇨ నేతి బీరకాయలో నెయ్యి ఎంత ఉందో ఎక్సైజ్ శాఖ పనిలో నిజాయితీ అంతా ఉందంటు బహిరంగ చర్చలు..
- ⇨ వార్త కథనాలకు స్పందించని శాఖ అధికారులు..




పినపాక, మే 13(విజన్ ఆంధ్ర): పినపాక మండలంలో బయ్యారం క్రాస్ రోడ్, జానంపేట లో గల బినామీ వైన్ షాప్ నిర్వాహకులు సంబంధిత శాఖ అధికారులకు నెలసరి ముడుపులు ముట్ట చెబుతూ.. తెలంగాణ ప్రభుత్వ నిబంధనల ప్రకారం వైన్ షాపులలో మద్యాన్ని ఎమ్మార్పీ ధరకే విక్రయించాల్సి ఉండగా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఎమ్మార్పీకి మంగళం పలుకుతూ సిండికేట్ దందాకు తెరలేపి ఒక అడ్డా ఏర్పాటు చేసుకొని ఒక్కొక్క క్వార్టర్ సీసాపై 20 నుండి 30 రూపాయలు అదనంగా వసూల్ చేస్తూ అధిక మొత్తంలో బెల్ట్ షాపులకు మద్యాన్ని తరలిస్తు పేదవాడి రక్తం పిండుతూ కరెన్సీ నోట్ల కట్టలను శాసిస్తున్న పినపాక మద్యం మాఫియా.. ఇక్కడ 20 రూపాయలే కదా అనుకుంటే పొరపాటేనండోయ్ పినపాక మండలంలో 70 ఊర్లు ప్రతి ఊరికి పది బెల్ట్ షాపుల పై మాటే ఒక్కో షాపు యావరేజ్ గా 10 క్వార్టర్లు అమ్మిన ఇంచుమించుగా రోజుకు7వేల కోటర్లు అక్షరాల ఒక రోజు ఆదాయం లక్ష 40,000 వేల రూపాయల బ్లాకు దందా నెలకు సంవత్సరానికి రెండు సంవత్సరాల కాల పరిమితికి వీరి ప్రభుత్వం ఇచ్చే మార్జిన్ కాక వీరు మాఫియా ద్వారా పొందేది 10 కోట్ల పైనే ఏ అధికారి నైనా సరే ఏదో ఒక సున్నా దగ్గర పడగొట్టి నెలసరి మామూళ్లు ముట్టచెబుతూ వీరి యొక్క మద్యం దందా ఆకాశమే హద్దుగా కొనసాగిస్తున్నారు. - మొద్దు నిద్రలో మణుగూరు ఎక్సైజ్ శాఖ అధికారులు...

కంచె చేను మేస్తున్న చందంగా మద్యం సిండికేట్ అరికట్టడం లో ఎక్సైజ్ శాఖ అధికారుల పని తీరు మాత్రం మారడం లేదు.నాటు సారాను నియంత్రించడంలో ముందు వరుసలో ఉన్న ఎక్సైజ్ శాఖ మద్యం మాఫియాను అరికట్టలేకపోతున్నారు. కారణం నెలసరి ముడుపులు నాటు సారా అమ్మకం దారులు నిరుపేదలు ముడుపులు చెల్లించుకోలేరు అందుకే వారిపైన రైడ్లు కేసులు. బహుశా వారు కూడా నెలసరి ముడుపులు చెల్లిస్తే నాటు సారా అమ్మకానికి కూడా సహకరిస్తారు వీళ్ళు.ముడుపులు తీసుకోకపోతే నిజాయితీగల ఆఫీసర్లు అయితే బ్లాకు దందా నడిపిస్తున్న మద్యం షాపులపై ,సిండికేట్ ల పైన బెల్ట్ షాపులపైన రైడ్ లు ఎందుకు నిర్వహించడం లేదు సమయపాలన పాటించని వైన్ షాపుల పై చర్యలు ఎందుకు తీసుకోవటం లేదు ఈ దందా నిర్మూలించడంలో ఎందుకు వెనక పడుతున్నారు అనేది అందరిలో ఉన్న ప్రశ్న ఒక్క మాటలో చెప్పాలంటే నెలసరి ముడుపులకు అలవాటు పడి ఈ వ్యవస్థను ఎంకరేజ్ చేస్తుంది చేపిస్తున్నది ఎక్సైజ్ శాఖ అధికారులు అనడం లో అతిశయోక్తి లేదు. అగ్నికి వాయువు తోడైనట్లు మద్యం మాఫియా కి ఎక్సైజ్ శాఖ అధికారులు తోడు కావడంతో ఇక వారి దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది మందుబాబుల రక్తాన్ని సిండికేట్ పేరుతో పీల్చుకు తింటున్నారు. ఇకనైనా పై అధికారులు స్పందించి పినపాక మండలంలో మద్యం సిండికేట్ పై చర్యలు తీసుకొని వారి దందా కు చెక్కు పెట్టాలని వైన్ షాపులలో కింగ్ ఫిషర్ స్ట్రాంగ్, కింగ్ ఫిషర్ లైట్, రాయల్ స్టాగ్, ఇంపీరియల్ బ్లూ, ఎంసీ డైట్, అఫీషియల్ ఛాయిస్ వంటి బ్రాండ్లను నిలువ ఉంచి వినియోగదారులకు ఉపయోగపడేలా చూడాలని పలువురు ప్రజలు, మేధావులు కోరుకుంటున్నారు.

## మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలో

# రైతుల ఆందోళన

- ⇨ వరి కొనుగోలు జాప్యానికి ధర్నా
- ⇨ వరి కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం కొనుగోలు జాప్యాన్ని నిరసిస్తూ
- ⇨ సుల్తాన్పూర్ వద్ద నాందేడ్ - అకోలా 161 వ జాతీయ రహదారిపై కొర్పోల్ గ్రామానికి చెందిన రైతులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ధర్నా చేపట్టారు.
- ⇨ దీంతో జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్ల మేర భారీగా వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి
- ⇨ రైతులు తమ వరి ధాన్యాన్ని ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయాలంటూ డిమాండ్ చేశారు.



చౌటకూర్ మే 13 (విజన్ ఆంధ్ర) :- మండలం కొర్పోల్ గ్రామానికి చెందిన రైతులు వరి ధాన్యం కొనుగోలు జాప్యాన్ని నిరసిస్తూ సుల్తాన్పూర్ వద్ద నాందేడ్-అకోలా 161 జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. మంత్రి దామోదర్ రాజనర్సింహ నియోజకవర్గంలో ఈ ఆందోళన ఘటన చోటుచేసుకుంది. రైతులు తమ ధాన్యాన్ని రోడ్డుపై పోసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీంతో రహదారిపై సుమారు 2 కిలోమీటర్ల మేర వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

కలెక్టర్ ప్రతీక్ జైన్ గత వారం కొనుగోలు కేంద్రాలను సమీక్షించి ధాన్య కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించినప్పటికీ, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్య సేకరణలో జాప్యం, సరియైన పరిశీలన లేకపోవడం వంటి సమస్యలు ఉన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, కేంద్రాల్లో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ధర్నా సమాచారం తెలుసుకున్న జోగిపేట సీఐ అనిల్ కుమార్ ఘటనస్థలానికి చేరుకొని రైతులతో మాట్లాడి నచ్చ చెప్పారు. పోలీసుల జోక్యంతో రైతులు ధర్నా విరమించారు. తాజాగా జిల్లా అదనపు కలెక్టర్ పాండు స్పందించి స్థలానికి వచ్చి రైతుల వివరాలు సేకరించారు. 2-3 రోజుల్లో వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేసేందుకు అధికారులు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అధికారులు కొనుగోలు కేంద్రాలను సమీక్షిస్తున్నప్పటికీ, కొనుగోళ్ళు అంతంత మాత్రంగా సాగుతున్నాయని రైతులు చెబుతున్నారు. ఇప్పటికైనా కేంద్రాల్లో వేగవంతమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన రైతుల సమస్యలను హైలైట్ చేస్తూ, ధాన్య కొనుగోళ్ళ ప్రక్రియను మెరుగుపరచాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.